RNI TELTEL/2024/89620

నేటి

# శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 325, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 28 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-



2 లో

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ

- సచివాలయంలో సీఎంను కలిసిన ఆరుగురు మాజీ మావో నేతలు
- సీఎంను కలిసిన వారిలో దేవ్‌జీ, రాజిరెడ్డి, బడే చొక్కారావు తదితరులు
- పలు అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం

తెలంగాణ ఉద్యోగులకు

## 'భారీ' ఊరట



2 లో

- రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!
- పెండింగ్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు
- విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ
- గ్రామ పంచాయతీలకు సైతం రూ. 389 కోట్ల నిధులు

# న్యాయ వ్యవస్థపై నమ్మకం నిలబడింది

- ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పుపై కవిత
- ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట
- నిందితుల పేర్లను డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ
- మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు
- 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్‌లో పోస్టు
- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు




హైదరాబాద్ :

దిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులందరిపైనా ఉన్న కేసులను కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ అభియోగాలు మోపిన 23 మందికి విముక్తి కల్పించింది. ఈ కేసులో కవితతో పాటు దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాకు కూడా ఊరట లభించింది. నిందితుల - మిగతా 2 లో

# దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలు నిర్వహించండి

- మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్
- లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ తర్వాత కేజ్రీవాల్ తొలి ప్రెస్ మీట్
- ఆప్‌ను నాశనం చేసేందుకు మోదీ, షా కుట్ర పన్నారని ఆరోపణ
- దమ్ముంటే ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్రానికి సవాల్
- తప్పుడు కేసు పెట్టినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈడీ కేసును కూడా ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని వెల్లడి



ఢిల్లీ :

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్లీన్‌చిట్ లభించిన అనంతరం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ని నాశనం చేసేందుకే కుట్ర పన్నారని ఆరోపించారు. దమ్ముంటే ఢిల్లీలో వెంటనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కేంద్రానికి సవాల్ విసిరారు.మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి సీనియర్ నేతలతో కలిసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసులో తనను, ఆప్ నేతలను ఇరికించినందుకు మోదీ, షా ద్వయం ఢిల్లీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదొక తప్పుడు, కల్పిత, పూర్తిగా నిరాధారమైన కేసని, అందుకే న్యాయవిచారణలో నిలవలేకపోయిందని అన్నారు. - మిగతా 2 లో

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ



- కుమారుడి వివాహానికి ప్రత్యేక ఆహ్వానం
- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ
- కుమారుడి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేక ఆహ్వానం
- క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం
- మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న వివాహ వేడుక

అమరావతి :

ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు.భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు - మిగతా 2 లో

## ఏపీకి మరో భారీ పరిశ్రమ




- దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- ఏపీకి రానున్న దేశంలోనే తొలి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1350 కోట్ల పెట్టుబడి
- అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- 2026 అక్టోబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యం
- ఈ ప్రాజెక్టుతో సుమారు 200 మందికి ప్రత్యక్ష ఉపాధి

అమరావతి :

ఏపీ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు. అమెరికా-జపాన్ దేశాలకు చెందిన ప్రొటీరియల్ అనే - మిగతా 2 లో



2 లో

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు

- శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ
- బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ ప్రచారం
- తాను ఆరోగ్యంగా ఉన్నానన్న బొత్స
- రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చానని వెల్లడి

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

- రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు
- వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
- 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా
- గృహ నిర్మాణం, వ్యవసాయరంగాలపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు
- 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



అమరావతి :

రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణంపై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల - మిగతా 2 లో

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



- ఇజ్రాయెల్ ఎంబసీ అధికారులకు అమెరికా రాయబారి కీలక ఆదేశాలు
- వెంటనే ఇజ్రాయెల్‌ను వీడాలని రాయబారి ఆదేశాలు
- ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేనప్పటికీ, దేశం వీడితే మంచిదని సూచన
- అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని స్పష్టీకరణ
- ఇరాన్‌పై అమెరికా భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు

ఢిల్లీ :

ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ, ఇజ్రాయెల్‌ను వెంటనే వీడాలని అమెరికా రాయబారి మైక్ హకబీ అక్కడి ఎంబసీలోని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్, అమెరికా మధ్య గత కొన్నాళ్ళుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఈ ఆదేశాలు జారీ చేశారు.వెంటనే ఇజ్రాయెల్‌ను వీడి స్వదేశానికి వెళ్లాలని సూచించారు. సిబ్బంది అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేదని, కానీ ఇరాన్‌పై అమెరికా - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఎడతెగని యుద్ధం



నాలుగురోజుల్లో ఉక్రెయిన్‌ను జయించగలనని పుతిన్ అనుకున్నారు. నాలుగురోజుల్లో రష్యాను దారికి తేగలనని ట్రంప్ భ్రమపడ్డారు. నాలుగేళ్ళు పూర్తిచేసుకున్న యుద్ధం మరో నాలుగేళ్ళకయినా ముగుస్తుందా? అన్నది అనుమానం. ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగితే కూడా ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి ౫88 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందట. రష్యాకు జరిగిన నష్టం అంతకంటే అధికం, లెక్కకు అందనిది. అప్పటివరకూ తనకున్న విస్తృత సహజవాయువు మార్కెట్‌ను ఈ యుద్ధం కారణంగా అది కోల్పోయింది. ఒక్క యూరప్‌ను తీసుకున్నా ఏటా నలభైబిలియన్ డాలర్లు నష్టపోతోంది. విదేశాల్లో 335 బిలియన్ డాలర్ల నిధులు ఇరుక్కుపోవడం రష్యాకు మరో దెబ్బ. అమెరికా అధ్యక్షుడు ఏవో హామీలు ఇస్తున్నారు కానీ, యుద్ధం ఆగినా కూడా అందులో అధికభాగం రష్యాకు దక్కవు. పశ్చిమదేశాల ఆర్థిక, ఆయుధ అండదండలు దండిగా ఉన్న ఉక్రెయిన్ సరే, రష్యా మాత్రం ఇంకెంతకాలమని యుద్ధం చేయగలదు?స్పెషల్ మిలటరీ ఆపరేషన్ అని ఓ చిన్న పేరు పెట్టి 2022లో యుద్ధరంగంలోకి దిగినప్పుడు రష్యాతో పాటు పశ్చిమదేశాలు కూడా ఉక్రెయిన్ దురాక్రమణ కొద్దిరోజుల్లోనే ముగిసిపోతుందని అనుకున్నాయి. కానీ, రెండో ప్రపంచయుద్ధం అనంతరం యూరప్‌లో సాగిన అతిపెద్ద యుద్ధంగా ఈ సైనిక చర్య పరిణమించింది. నాజీ జర్మనీకి వ్యతిరేకంగా సోవియట్ సైన్యం సాగించిన పోరాటం కంటే ఇదే సుదీర్ఘంగా సాగుతోంది. తాను అధికారంలో లేకపోవడంతోపాటు అసమర్థ బైడెన్ అమెరికా అధ్యక్షుడుగా ఉండటం వల్లనే పుతిన్ తలెగరేశారని, తాను తిరిగి అధికారంలోకి వచ్చిన మర్నాడే యుద్ధాన్ని ఆపేస్తానని డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల సభల్లో చెప్పుకున్నారు, పుతిన్‌ను లొంగదీయగల సమర్థత తనకు ఉన్నదని బలంగా నమ్మారు. అధ్యక్షుడైన తరువాత ఓవల్ ఆఫీసుకు ఉక్రెయిన్ అధినేతను పిలిచి, తన ఉపాధ్యక్షుడితో కలిసి అవమానించడానికి కూడా ట్రంప్ వెనుకాడలేదు. జెలెన్‌స్కీ కారణంగానే యుద్ధం వచ్చిందంటూ పుతిన్ పక్షాన, పుతిన్ భాషలో, పుతిన్ వాదనే ట్రంప్ చేశారు. రాజీకి రాకపోతే సహాయం నిలిపివేస్తానని హెచ్చరించి, నెలలపాటు అస్త్రాలు అందకుండా చేశారు. ఆ దెబ్బతో, ఉక్రెయిన్ తనవద్ద ఉన్న అరుదైన ఖనిజాలు తవ్వుకుపోవడానికీ, పునర్నిర్మాణంలో అధిక వాటా ఇవ్వడానికి అమెరికాతో బేరం కుదుర్చుకుంది. ఆ తరువాత ట్రంప్ గాలి రష్యామీదకు మళ్ళింది. చమురు కంపెనీలపై నిషేధాలతో, ఎగుమతులపై ఆంక్షలతోనూ, దాని మిత్రదేశాల మీద అదనపు సుంకాలతోనూ ఒత్తిడిపెంచే ప్రయత్నాలు అనేకం జరిగాయి. నిజానికి, యూరప్ సైతం సుదీర్ఘకాలం రష్యా చమురు, సహజవాయువుల దిగుమతులను నిలిపివేయలేకపోయింది. పాశ్చాత్యదేశాలు హెచ్చరించినప్పుడల్లా భారత్ తన ఏడాది దిగుమతులను వాటి ఒకరోజు దిగుమతితో పోల్చిచూపేది. లూకాయిల్, రోస్నెఫ్ట్ వంటి రష్యన్ చమురు కంపెనీలమీద అమెరికా అధ్యక్షుడు ఆంక్షలు విధించడం, దిగుమతులకు భారత్ దూరం కావడం వంటి పరిణామాలు రష్యాను కొంత దెబ్బతీసినమాట నిజం. అయితే, ఆంక్షలు రష్యాను బలహీనపరిచాయే తప్ప, సాగిలబడేట్టు చేయలేకపోయాయి. ఏడాదిపాటు తీవ్రంగా శ్రమించిన తరువాత, ఉక్రెయిన్, రష్యాలను ట్రంప్ చర్చలకు కూచోబెట్టగలిగారు కానీ, భూభాగాలు, నష్టపరిహారాలు, భద్రత హామీలు ఇత్యాది విషయాల్లో తగవు తీరకపోవడంతో వ్యవహారం ముందుకు సాగడం లేదు.యుద్ధంలోకి అడుగుపెట్టిన కొత్తల్లో రష్యా మంచి జోరుగా ఉక్రెయిన్ భూభాగాల్లోకి చొరబడగలిగిందని, ఆ తరువాత ఎక్కువ వదులుకొని, కొంత నిలబెట్టుకోగలిగిందని అంటారు. యుద్ధంలో అసత్యాలు అర్థసత్యాలే తప్ప నిజం వెలుగుచూడదు. విజయాలు, మరణాల లెక్కలనూ అనుమానించాల్సిందే. రెండుదేశాలు అపార ఆస్తి, ప్రాణనష్టాలు చవిచూశాయి. గత ఏడాది డిసెంబరు నాటికి మూడులక్షల పాతికవేలమంది రష్యన్ సైనికులు, లక్షా నలభైవేలమంది ఉక్రెయిన్ సైనికులు కన్నుమూశారని ఒక అమెరికన్ సంస్థ అంచనా. తన అధీనంలో ఉన్న ఉక్రెయిన్ భూభాగాలను వదులుకోకపోవడంతో పాటు, వ్యూహాత్మకంగా అవసరమైన ప్రాంతాల నిస్సైనికీకరణను కూడా రష్యా కోరుతున్నదువల్లనే చర్చలు ముందుకు సాగడం లేదని అంటారు. ఉక్రెయిన్‌కు ఇకపై మారణాయుధాలు అందవన్న హామీతో పాటు, ఈ యుద్ధానికి మూలకారణమైన నాటో విస్తరణ విషయంలోనూ నిర్దిష్టమైన హామీ పాశ్చాత్యదేశాల నుంచి దక్కేవరకూ రష్యా వెనక్కుతగ్గదు. 2030లో కూడా మీడియా ఇదే యుద్ధాన్ని, అవే సమస్యలను, ఇవే అంశాలను చర్చించుకోవాల్సి ఉందని ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్య అతిశయోక్తి కాకపోవచ్చు.

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి** – ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019 కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029 లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్ : అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు.వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే :** "వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం.ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు."వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతున్న సీఎం చంద్రబాబు.

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



**మొదటిపేజీ తరువాయి** – భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు.ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌పై దాడులకు దిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికలు చేసినప్పటికీ అణు ఒప్పంద చర్చలు అంత ఫలప్రదంగా ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఇజ్రాయెల్‌లోని తన ఎంబసీకి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ఇప్పటికే పలుమార్లు అమెరికాకు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని ప్రకటించింది.

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ



**మొదటిపేజీ తరువాయి** – దశాబ్దాల పాటు అడవిని నమ్ముకుని సాయుధ పోరాటం చేసిన మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఇప్పుడు ప్రజాస్వామ్య మార్గంలోకి అడుగుపెడుతున్నారు. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' చివరి అంకానికి చేరుకోవడంతో, కీలక నేతలు వరుసగా లొంగిపోతున్నారు. ఈ క్రమంలో, హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతలు ఈరోజు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇటీవలే డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన సీనియర్ నేతలు తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ), మల్లా రాజిరెడ్డి (సంగ్రామ్), బడే చొక్కారావు (దామోదర్), నూనె నరసింహారెడ్డి (గంగన్న)లతో పాటు సుజాతక్క, చంద్రన్నలు ముఖ్యమంత్రిని కలిశారు. దశాబ్దాల అజ్ఞాతవాసం తర్వాత ఈ అగ్రనేతలంతా నేరుగా అధికార కేంద్రమైన సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో భేటీకి వెళుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు "సీఎంతో ఏం చర్చిస్తారు?" అని ప్రశ్నించగా, అగ్రనేత దేవ్‌జీ స్పందిస్తూ "పొలిటికల్ ఎజెండా" అని క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. దీనితో వీరంతా భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. లొంగిపోయిన నేతల పునరావాసం, వారి కుటుంబాల భద్రతపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీరు చేపట్టబోయే తదుపరి కార్యాచరణపై సీఎంకు వివరించినట్లు సమాచారం.

# న్యాయ వ్యవస్థపై నమ్మకం నిలబడింది

**మొదటిపేజీ తరువాయి** – పేర్లను డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.

**జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారు? :** దిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలంగాణ ప్రజలకు తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆమె గుర్తు చేశారు. అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పును వెలువరించిందని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని కవిత వివరించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానన్నారు. ఈ కేసు వల్ల తాను, తన కుటుంబం 5 నెలల పాటు క్షోభ అనుభవించామన్నారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. తన కుటుంబానికి దూరమై, 5 నెలలు జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారని ఆమె ప్రశ్నించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు."మేము ముందు నుంచి ఏదైతే తెలంగాణ ప్రజలకు చెబుతూ వచ్చామో అదేవిధంగా ఇవాళ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో న్యాయవ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా కాపాడింది. రాజకీయపరంగా కేసు పెట్టారని నేను పదే పదే చెప్పిందే నిజమైంది. కడిగిన ముత్యంలా బయటకు



వస్తానని నేను ఇంతకు ముందే చెప్పాను. అదేవిధంగా రావడం జరిగింది. నేను జైలులో ఉన్న సందర్భంలో కార్యకర్తలు అనేక సార్లు వారి సొంత డబ్బులు ఖర్చు చేసి దిల్లీకి వచ్చి నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను"- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**సరైన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారు :** విచారణ సందర్భంగా సరైన ఆధారాలు లేకుండానే ఈ కేసులో పేర్లు చేర్చారని విచారణ సందర్భంగా సీబీఐపై రౌస్ అవెన్యూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని మండిపడింది. నిందితులు తప్పు చేశారనటానికి సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. తగిన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సీబీఐ అధికారులపైనే దర్యాప్తు జరగాలని అభిప్రాయపడ్డారు. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా ఇతర నిందితులందరిపై సీబీఐ కేసులు కొట్టివేసింది. నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లపై కోర్టులో 45 రోజుల పాటు వాదనలు సాగాయి.

**నాకు ఈ కేసుతో సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పా :** దిల్లీ మద్యం కేసులో తనకు ఏమాత్రం సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పానని, తాను అన్నదే నిజమని ఇవాళ కోర్టు తీర్పుతో తేలిందని కవిత అన్నారు. కొన్ని నెలలపాటు జైలులో ఉంచి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు తెలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని మండిపడ్డారు. తనపై పెట్టిన కేసువల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా తన అన్న కేటీఆర్ పోస్టుచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి తాను కారణమా? అని ఆమె కేటీఆర్‌ను ప్రశ్నించారు. ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవటం, ఉద్యోగాలు ఇవ్వకపోవటం బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు.

**మూడు నెలల్లో కొత్తపార్టీ పెడుతున్నా :** అభ్యర్థులను మార్చకుండా మళ్లీ వాళ్లకే టికెట్లు ఇవ్వటం బీఆర్ఎస్ ఓటమికి ఓ కారణమని కవిత అన్నారు. దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇచ్చి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అన్నింటికంటే ముఖ్యంగా వారి అహంకార ధోరణే పార్టీ ఓటమికి కారణమన్నారు. ఇవాళ కోర్టు తీర్పును వారికి అనుకూలంగా మార్చుకుని మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదన్నారు. మరో మూడు నెలల్లో కొత్త పార్టీ పెట్టబోతున్నానన్నారు. తనపై పెట్టిన కేసులపై మూడేళ్లుగా ఒంటరిగానే పోరాడుతున్నానని కవిత తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నాకు ఎప్పుడూ మద్దతు రాలేదన్నారు. పార్టీ పెట్టే ముందే కోర్టు తీర్పు రావటం సంతోషకరమన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.

**హామీ నెరవేర్చిన సర్కార్**

ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.

**పంచాయతీలకూ నిధుల పంపిణీ**

స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

## వాస్తవాలు ఒప్పుకో... నేను కాదు మీ అహంకారమే ఓటమికి కారణం

**కేటీఆర్‌కు కవిత కౌంటర్**

**మద్యం కుంభకోణం కారణంగా బీఆర్ఎస్ ఓడిపోయిందని అభిప్రాయపడిన కేటీఆర్**

**ఓటమికి నేను కారణమా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కవిత సవాల్**

**ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, దోపిడీదారులకు టిక్కెట్లు ఇవ్వడం ఓటమికి కారణమని వెల్లడి**

**మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కవిత వ్యాఖ్య**



**మొదటిపేజీ తరువాయి** – వాస్తవాలు ఒప్పుకో అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై కేటీఆర్ స్పందించారు. మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చివేశారని, తెలంగాణలో ఆ కారణంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈరోజు కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగిందని అన్నారు.మద్యం కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయంపాలైందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టును చూశానని, తనపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమా సమాధానం చెప్పాలని నిలదీశారు.ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే తిరిగి టిక్కెట్లు ఇవ్వడం, అన్నింటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈరోజు కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూస్తున్నారని, ఇది సరైనపద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని కేటీఆర్‌కు సూచించారు.

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు

**మొదటిపేజీ తరువాయి** – తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రొటీన్ హెల్త్ చెకప్ లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన వివరణ ఇచ్చారు. బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అటు, బొత్స కుటుంబ సభ్యులు కూడా ఈ ప్రచారాన్ని ఖండించారు.

## ఏపీకి మరో భారీ పరిశ్రమ

**మొదటిపేజీ తరువాయి** – సంయుక్త సంస్థ ఈ ప్రాజెక్టును తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో స్థాపించనుంది. రూ.1350 కోట్ల భారీ పెట్టుబడితో 'మెట్‌గ్లాస్ ఇండియా' పేరుతో ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు కంపెనీ ప్రకటించింది.ఈ స్టీల్ ప్లాంట్‌ను ప్రొటీరియల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ అత్యాధునిక జపాన్ టెక్నాలజీని ఉపయోగించి అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలిదశలో ఏటా 30 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను ప్రారంభించ నున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభిస్తామని ప్రొటీరియల్ సంస్థ సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాల వల్లే తాము ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్టీల్ ప్లాంట్ రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని భావిస్తున్నారు.

## మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్

**మొదటిపేజీ తరువాయి** – ఈ కేసులో విచారణ ప్రారంభించడానికి తగిన ఆధారాలు లేవని రౌస్ అవెన్యూ కోర్టు 600 పేజీల తీర్పులో స్పష్టం చేసిందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. సీబీఐ కేసును కోర్టు కొట్టేసిన నేపథ్యంలో, ఈడీ కేసు కూడా నిలబడదని, త్వరలోనే దానిని ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని తెలిపారు. ఈ తీర్పుతో తాను, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి ఆప్ నేతలు 'కట్టర్ ఇమాన్‌దార్' (అత్యంత నిజాయతీపరులు) అని మరోసారి రుజువైందని అన్నారు."ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలే ఈ కుట్రకు సూత్రధారులు. మమ్మల్ని అధికారం నుంచి దించేందుకే నాలుగేళ్లుగా సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలను వాడుకుని వేధించారు" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే, బీజేపీకి 10 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు ఉన్నా ఎందుకు జైలుకు వెళ్లడం లేదని, కాంగ్రెస్ ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు.ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.



# కుట్రలు పటాపంచలు... కడిగిన ముత్యం కవితక్క!

## కుట్రదారులకు చెంపదెబ్బ కొట్టేలా న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ..?ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్కకు రౌస్ అవెన్యూ కోర్టులో భారీ ఊరట లభించడం సత్యం గెలిచిందనడానికి నిదర్శనం. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా కవితక్కపై సీబీఐ మోపిన తప్పుడు అభియోగాలన్నింటినీ న్యాయస్థానం కొట్టివేసి, ఆమెకు 'క్లీన్ చిట్' ఇవ్వడాన్ని తెలంగాణ జాగృతి శ్రేణులు, తెలంగాణ ప్రజానీకం ముక్తకంఠంతో హర్షిస్తున్నారు. సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జితేందర్ సింగ్ వెలువరించిన ఉత్తర్వులు కుట్రదారులకు పెద్ద చెంపదెబ్బ. కవితక్కతో పాటు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న 23 మంది నిందితులు తప్పు చేశారనడానికి దర్యాప్తు సంస్థలు ఎలాంటి సాక్ష్యాధారాలు చూపలేకపోయాయని కోర్టు కుండబద్దలు కొట్టింది. నిజం నిప్పులాంటిది.. అది ఎప్పటికైనా గెలిచి తీరుతుందని ఈ తీర్పు ద్వారా మరోసారి రుజువైంది. కవితక్కపై జరిగిన కుట్రలు నేడు పటాపంచలయ్యాయి. కడిగిన ముత్యంలా, మరింత రెట్టించిన ఉత్సాహంతో కవితక్క బయటకు రావడం యావత్ తెలంగాణ ప్రజలకు, జాగృతి కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. న్యాయవ్యవస్థపై మాకున్న నమ్మకం ఈ తీర్పుతో మరింత బలపడింది.కప్పాటి పాండురంగారెడ్డి, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు.

# కాంగ్రెస్ ఉపసర్పంచ్ కి కేఎల్ఆర్ పరామర్శ

## బొల్లి కుమార్ యాదవ్ ఇంటికి కిచ్చెన్న



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): ప్రజాసేవకుడే నాయకుడు అంటూ పదేపదే చెబుతుంటారు మన కిచ్చెన్న. మాటలతోనే కాదు... నిజజీవితంలోనూ... ఆచరించి చూపే మాజీ లెక్చరర్.మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచి, మండల బీసీ కో-ఆర్డినేటర్ బొల్లి కుమార్ యాదవ్ ను పరామర్శించారు కేఎల్ఆర్ ఇటీవల అనారోగ్యం పాలై... చికిత్స పొందుతున్న కుమార్ యాదవ్ ఆరోగ్యంగా తిరిగి మళ్లీ ప్రజాసేవ చేయాలని లక్ష్మారెడ్డి కోరుకున్నారు.కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండటమే కాకుండా... నిరంతరం ప్రజల అత్యవసరాలకు సైతం సొంత నిధులతో చేయూత నిచ్చే మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ ప్రజావాణి నోడల్ ఆఫీసర్ గా రమణచారి నియామకం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి డిచ్ పల్లి మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 27.: తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ టి.యాదగిరి రావు ఆదేశాలమేరకుడాక్టర్ కె.వి.రమణచారిని రెడ్రెసల్ ఆఫ్ గ్రీవనెస్(సీఎం ప్రజావాణి) నోడల్ ఆఫీసర్ గా నియమిస్తూ వర్సిటీ రిజిస్టర్ ఎం.యాదగిరి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కే.వి. రమణచారి కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్ గా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పీఆర్వో గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# భీంగల్ పట్టణంలో నీటి సమస్య రానీయద్దుని ముందుస్తు చర్యలు చేపట్టాలని సమావేశం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ) ఫిబ్రవరి27.: భీంగల్ పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాలలో రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలనువేగవంతం చేయాలని, ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. అలాగే గ్రామాలలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని, లబ్ధిదారులకుఇసుక సరఫరాలో జాప్యం లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

# మండలకేంద్రంలో మార్చి1వ తేదీన హోలీ లెంగీ మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి27. : ధర్పల్లి మండలకేంద్రంలోని బంజారా భవనంలో మార్చి1వ తేదీన బంజారా హోలీ లెంగీ మహోత్సవం నిర్వహించానున్నట్లు శేషాంక్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోతీలాల్ తెలిపారు. ఈ వేడుకకు నిజామాబాద్ జిల్లాలోని బంజారా సోదరీసోదరులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయలని ఆయన పిలుపునిచ్చారు. బంజారా సంస్కృతి ఉట్టిపడేలా ఈ ఉత్సవం జరగనుంది.

## మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం వాయిదా




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 27.:: ధర్పల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన ఇసుక బహిరంగ వేలం నివారియ కారణాల వల్ల రద్దయినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ తెలిపారు. మండల తహసిల్దార్ శాంత అందుబాటులో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఓన్నాజీపేట్, కొట్టాలపల్లి గ్రామాల్లో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సుమారు 200టాక్టర్ల ఇసుకను శుక్రవారం వేలం వేయాల్సి ఉండగా మరో రోజున ఉంటుందిన్నారు.

# స్వర వీణావాణి, డాక్టర్ సంధ్యారాణి

## రామదాసు సంకీర్తనలు, శివ స్తుతులతో ప్రాచుర్యం పలు వేదికలపై కచేరీలు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందాక ఖాళీగా వుండకుండా సంగీతమే వ్యాపకంగా సాధన చేస్తూ అదే ప్రపంచంగా భావిస్తూ పలు వేదికలపై వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ కచేరీలు చేస్తూ గుర్తింపు



పొందుతున్నారు ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్ ఆర్.సంధ్యారాణి నిత్య పరిశోధకులు,సంగీత సాహిత్య శ్రేష్ఠులు,నడిచే మ్యూజియంగా ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ వివియల్ యన్ శర్మ సతీమణి సంధ్యారాణి. ఖమ్మం విద్యారంగంలో ఆంగ్లోపన్యాసకునిగా లబ్ధప్రతిష్టులైన దివంగత రావులపాటి ఆత్మారాంరావు,సరస్వతి దంపతుల తనయ ఈమె. ఉద్యోగ విరమణ అనంతరం సంగీత సాధనపై దృష్టి సారించారు. ఈ క్రమంలో హేమ సౌందర్య,రాయప్రోలు సుబ్రహ్మణ్యం,డా.శశిశ్రీ వద్ద శాస్త్రీయ సంగీతాన్ని అవపోసన పట్టారు. పిమ్మట యల్వీయస్ ప్రసాద్ దగ్గర శాస్త్రీయ సంగీతంలోని మెళుకువలుతో పాటు వీణ తంత్రులను మీటే విధానాన్ని నేర్చుకున్నారు. దేశభక్తి,భక్తిగీతాలతో పాటు జానపద పాటలకు గాను లలిత సంగీతాన్ని పుసులూరి శ్రీలత వద్ద అభ్యసించారు. ఈ నేపథ్యంలోనే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి లలిత సంగీతంలో మొదటి సంవత్సరం ఉత్తీర్ణులవడం జరిగింది.దీని ద్వారా గాత్ర ఉచ్చారణ,స్వర జ్ఞానం,భావయుక్తంగా ఆలపించడం ఆకళింపు చేసుకున్నారు. ఖమ్మం కళాక్షేత్రంలో జరిగే ప్రతి సాంస్కృతిక వేడుకకు డాక్టర్ శర్మతో కలిసి హాజరై సంగీత విభావరులను వీక్షించి ఆస్వాదించడంతో పాటు వేదికలపై గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరిస్తుంటారు.

### కచేరీలతో లభించిన ప్రాచుర్యం



భద్రాద్రి రాముని కీర్తిస్తూ 400 కు పైగా సంకీర్తనలు రాసి తన భక్తిని చాటుకున్న పరమ భక్తాగ్రేసరుడు,రామ భక్తులలో అగ్రగణ్యుడైన వాగ్గేయకారుడు కంచర్ల గోపన్న(శ్రీ రామదాసు) జయంతి ఉత్సవాలు గత జనవరి నెల చివరిలో నేలకొండపల్లిలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉచిత సంగీతం నేర్పించే స్వర సుమార్చన బృందంతో కలిసి రామదాసు మందిరంలో సంధ్యారాణి స్వరార్చన చేసి ఆకట్టుకున్నారు.శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ శివ సువర్ణమాల స్తుతిని అత్యంత భక్తి ప్రవృతులతో ఆలపించిన తీరు ప్రశంస లందుకొంది.లయ బద్ధంగా,శృతి బద్ధంగా,రాగయుక్తంగా, కర్ణపేయంగా పాడి ఆకట్టుకోవడం గమనార్హం. ఖమ్మం నగరంలోని బ్రాహ్మణ బజార్ లో గల శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానమైన శ్రీ భ్రమరాంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దీర్ఘ కచేరి చేసి గుర్తింపు పొందారు.సామాజిక మాధ్యమాలలో పలు భక్తి వీడియోల ద్వారా సంధ్యారాణి దర్శనమిస్తుంటారు.చక్కని వాచకం,భాషా స్పష్టత కలిగివున్న ఈమె వ్యాఖ్యానం కూడా శ్రోతలను ఆకట్టుకుంటుంది. కచేరి సందర్భాల్లో అన్యభాషా పదాలు దొర్లకుండా స్వచ్ఛమైన తెలుగులో వ్యాఖ్యానం చేయడం విశేషం.సంగీత సాధనకు, కచేరీలలో పాల్గొనడానికి కళల పట్ల అమితాసక్తిగల తన భర్త డాక్టర్ శర్మ ప్రోత్సాహం,కృషి కారణమని,తమ ఇరువురి అభిరుచులు ఒకే విధంగా వుండడంతో తన సంగీత ప్రయాణం సజావుగా సాగుతోందని సంధ్యారాణి పేర్కొన్నారు. భవిష్యత్ లో డాక్టర్ సంధ్యారాణి సంగీత యాత్ర ద్వారా ఖమ్మం ఖ్యాతి మరింతగా ఇనుమడించగలదని ఆశిద్దాం.

# భూదాన్ భూ వ్యవహారం లో అభాసుపాలైన ప్రతిపక్ష పార్టీలు

## - నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: భూదాన్ భూముల వ్యవహారంలో పతి పక్షాలు అభాసుపాలైన ఇంకా మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేయడం తగదని కాంగ్రెస్ నగర అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు మూడు రోజులుగా నడుస్తున్న భూదాన్ భూ వ్యవహారం లో నిండా మునిగిన ప్రతి పక్ష పార్టీలు సైతం రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. కొండను తవ్వి ఎలుకను బట్టిన విపక్షాలు, పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వం అని గగ్గోలు పెట్టిన ముఠా పార్టీలకు అసలు పేదల ఇండ్ల కంటే బడా బాబుల ఇండ్లే ఎక్కువ ఉండటం నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టు ఉంది అని తెలిపారు. ముఠా మెస్త్రీలు ఏర్పాటు చేసుకున్న ఏజెంట్స్ తమ నుండి వసూలు చేసిన లక్షల రూపాయల డబ్బులను తిరిగి ఇవ్వాల్సిందిగా వారిని పట్టుకుని కట్టేసి నిలదీస్తున్న ప్రజల పక్షాన తాము నిలిచి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. తమ గుట్టు ఎక్కడ బయట పడుతుందోనని ఆందోళనలో ముఠా మెస్త్రీలు ఉన్నారని తెలిపారు. 2019 నుండి 2023 వరకు వెలుగుమట్ల భూముల పట్ల అనాటి ప్రభుత్వం పన్నిన కుట్రలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం తో తమ తప్పులను మంత్రి తుమ్మల వైపు వేయాలని చూస్తున్న వైనం ను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలు ప్రతి పక్షాలకు ఇటివల జరిగిన ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలం లోనే వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగడం, ఖమ్మం లో ఖిల్లా టూ నరసింహ స్వామి గుట్ట కు రోప్ వే, తీగల బ్రిడ్జి, టీటీడీ దేవస్థానం, స్టేడియం, కళ్యాణ మండపం ఇలాంటి నిర్మాణాలతో పర్యాటక కేంద్రంగా తయారు చేయడం , స్వామి నారాయణ స్కూల్,ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ, వంటి విద్యాలయాలు స్థాపన, ఆధునిక వ్యవసాయ మార్కెట్, ఫ్రూట్ మార్కెట్ ఇలాంటి వాణిజ్య సదుపాయాలతో ఖమ్మం ను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిలుపుతున్న మంత్రి తుమ్మల పై ప్రతిపక్షాల అక్కసు వెళ్లగక్కటం తగదు అని తెలిపారు. మచ్చలేని మహానేత పై మరకలు పులమతానికి ప్రయత్నిస్తున్న గాలి ముఠాలకు ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గాలి ముఠాలు ఏమి చేయాలో అర్థం కాక అభాసు పాలు కావడం ఖాయం అని తెలిపారు. నిజమైన పేదలు ఎక్కడన్నా వారిని గుర్తించి మరీ ఇండ్లు ఇస్తున్న తుమ్మల పట్ల నిర్వాసితులు విశ్వాసం వ్యక్తం చేయడం తో పాలు పోనీ స్థితి లో ముఠా మెస్త్రీలు ఉన్నారని తెలిపారు. ఇక్కడేదో జరిగిపోతుందని హైదరాబాద్ నుండి వచ్చిన డ్రామా రావు కు ఇక్కడ జరిగేదంతా తమ నాయకుల స్క్రిప్ట్ ప్రకారం జరుగుతున్న డ్రామా మాత్రమేనని, తమ నుండి డబ్బులు వసూలు చేసిన ఏజెంట్లను పట్టుకుని చితక బాదుతున్న బాధితులను చూసి,నిజమైన పేదలకు తుమ్మల న్యాయం చేస్తారు అని నిర్వాసితులు స్వయంగా చెప్పడంతో సొంత వారినే చివాట్లు పెట్టి వెళ్ళన డ్రామారావు. జరుగుతున్న తతంగమంతా చూస్తున్న జిల్లా ప్రజలకు ఒక్కటైతే క్లియర్ గా అర్థమైంది. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో సాధ్యమైతే సాయం చేయడం తప్ప ఏ ఒక్కరికి హానీ చెయ్యని గుణం తుమ్మల నాగేశ్వరరావు దని, తండ్రికి తగ్గ తనయుడు గా ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న యుగంధర్ పట్ల రాజకీయంగా ఎదుర్కోలేని కొన్ని శక్తులు ఒక ముఠా గా ఏర్పడి పచ్చని ఖమ్మం లో చిచ్చులు పెట్టాలని చూస్తున్నారని, కానీ అవేవీ జరగవని, నిరాశ్రయులైన ప్రతి పేదవారికి ఇండ్లు ఇచ్చే బాధ్యత తుమ్మల నాగేశ్వరరావు తీసుకుంటారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఆకాశం పై ఉమ్మితే అది మన మీదే పడుతుంది.తుమ్మల పై బురద చల్లాలని చూస్తే బురదలో కూరుకు పోతారు ఇది నిజం అని దీపక్ చౌదరి తెలిపారు.

# తెలంగాణలో ఇక ఔట్‌సోర్సింగ్ కు చెల్లు

**30 వేల మంది ఉద్యోగులపై ఎఫెక్ట్**

**సిబ్బంది తొలగింపు దిశగా ఆర్థిక శాఖ కసరత్తు**

**పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, మార్కెటింగ్, హెల్త్ విభాగాల్లోనే ఎక్కువ**

**ఇప్పటికే కంటిన్యూ ఆర్డర్లు లేక ఐదారు నెలలుగా నిలిచిపోయిన వేతనాలు**

**30 వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాల్లో తీవ్ర ఆందోళన**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పొరుగు సేవల(ఔట్సోర్సింగ్) కు ముగింపు పలికే దిశగా ఆర్థిక శాఖ ఫైళ్లను కదుపుతోంది. పంచాయతీ రాజ్, రెవెన్యూ, మున్సిపల్, మార్కెటింగ్, హెల్త్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. ఇప్పటికే కంటిన్యూ ఆర్డర్లు లేక ఐదారు నెలలుగా వేతనాలు నిలిచిపోయాయి. గ్రూప్-3, 4తోపాటు వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల ద్వారా కొత్తగా ఎంపికైన సుమారు 10 వేల మంది ఉద్యోగులను ఈ పోస్టుల్లో నియమించినందున ఆ మేరకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెప్తున్నారు. కానీ నియమించిన ఉద్యోగులకు, కొనసాగింపు ఉత్తర్వులు రాని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మధ్య తేడా 20 వేల దాకా ఉండడం కలవరపెడ్తోంది. కాగా, ఈ వ్యవహారంపై ఔట్ సోర్సింగ్ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉన్నఫళంగా తమను ఉద్యోగాల్లోంచి తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడ్తాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

### బోగస్ ఉద్యోగుల ఏరివేత పేరుతో మొదలైన ప్రక్రియ

ఆర్థిక శాఖ దగ్గర ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో మొత్తం 4.93 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో చాలా వరకు బోగస్ ఉద్యోగులు ఉన్నారనే అనుమానాలు మొదట్లో వ్యక్తమయ్యాయి. దీంతో వారందరి వివరాలను ఆధార్ తో అప్ డేట్ చేయాలని, ఆ ప్రక్రియ పూర్తయితేనే జీతాలు జమచేస్తామని ఆర్థిక శాఖ స్పష్టంచేసింది. ఆమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ తమ వివరాలను ఆధార్ తో అనుసంధానం చేశారు. ఈ అప్ డేట్ ప్రక్రియ పూర్తయ్యాక పెద్దగా బోగస్ పేర్లు బయటపడలేదు. దీంతో సీఎం వద్ద సమాధానం చెప్పుకునేందుకు తమ పరిధిలోని సిబ్బందిని ఉన్నతాధికారులు తొలగిస్తున్నారని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కుదించడం ద్వారా భారాన్ని తగ్గించుకోవాలని ఆర్థిక శాఖ భావిస్తున్నట్లు చెప్తున్నారు. అందుకే వివిధ శాఖల నుంచి వస్తున్న కంటిన్యూయేషన్ ఆర్డర్ల ఫైళ్లకు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ క్లియరెన్స్ఇవ్వడం లేదని అంటున్నారు. బోగస్ ఏరివేత పేరుతో మొదలైన ప్రక్రియ, చివరకు ఉద్యోగుల తొలగింపునకు దారితీస్తోందన్న ఆందోళన తాత్కాలిక సిబ్బందిలో వ్యక్తమవుతోంది.

### వివిధ శాఖలపై ప్రభావం

ఔట్ సోర్సింగ్ సిబ్బంది తగ్గింపు ప్రభావం కేవలం రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలతోపాటు పలు కీలక విభాగాలపైన పడుతోంది. ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కమ్ లతో పాటు రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, ఆర్టీసీ, పురపాలక శాఖల్లోనూ ఈ తరహా కుదింపులు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1500 మంది మండల, క్లస్టర్ కంప్యూటర్ ఆపరేటర్లకు ఫైనాన్స్ క్లియరెన్స్ లేకపోవడంతో వారి కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారింది. వీరి పనులను ఇకపై పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు చూసుకోవాలని ఉన్నతాధికారులు మౌఖికంగా ఆదేశించినట్లు తెలిసింది. అటు రెవెన్యూ శాఖలో ఆపరేటర్లు, ఇతర డేటా ఎంట్రీ సిబ్బంది మొత్తం 1200 మంది తొలగింపునకు రంగం సిద్ధమైంది. క్షేత్రస్థాయిలో పాలనా యంత్రాంగానికి మూలస్తంభాలుగా ఉండే టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల తొలగింపుతో పనులకు ఆటంకం కలిగే అవకాశముంది. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సాధారణ ఎన్నికల విధులు, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ఫారం 7, 8, 9 తదితర ఆన్ లైన్ పనుల్లో పాల్గొంటున్నారు. భూ రికార్డుల ప్రక్షాళన (ఎల్ఆర్ యూపీ), వెబ్ ల్యాండ్ నమోదు, ఐఎల్ఆర్ ఎంఎంఎస్ లాంటి కీలకమైన రెవెన్యూ పనులన్నీ వీరే నిర్వహిస్తున్నారు. అకాల వర్షాలు వచ్చినప్పుడు నష్టాల నమోదు, విద్యార్థులకు రెగ్యులర్ సర్టిఫికెట్ల జారీ వంటి డేటా ఎంట్రీ పనులు ఆపరేటర్ల బాధ్యతే. పంచాయతీరాజ్లోనూ మండల ఆఫీసుల్లో బర్త్, డెత్, ప్రభుత్వ స్కీముల డేటా ఎంట్రీ, చెక్స్ పేమెంట్, శానిటేషన్ వర్క్స్ ఎంట్రీ, ఇంటిపన్ను వంటివి క్లస్టర్ ఆపరేటర్లు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ సాంకేతిక పనుల్లో అనుభవం పనిచేస్తున్న వారిని తీసేసి, ఆ భారాన్ని నేరుగా పంచాయతీ కార్యదర్శులపై వేయనున్నట్లు తెలుస్తోంది. ఒకేసారి వేలాది మందిని పక్కనపెడితే రోజూవారీ పాలనా వ్యవహారాల్లో జాప్యం జరిగే ప్రమాదం ఉందని అధికార వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. అటు ప్రభుత్వ హేతుబద్ధీకరణ లక్ష్యం, ఇటు తాత్కాలిక ఉద్యోగుల కొనసాగింపు మధ్య సమతుల్యత సాధించడం ఇప్పుడు పరిపాలనా యంత్రాంగానికి ప్రధాన సవాలుగా మారింది. సర్దుబాటు పేరిట ఏళ్ల తరబడి పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను అకస్మాత్తుగా తొలగించడం సరికాదని సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి, తొలగింపులకు బదులుగా ఖాళీగా ఉన్న ఇతర విభాగాల్లో వారి సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నారు.

### కాగితాల దగ్గరే ఆగిపోయిన కార్పొరేషన్

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాగా, ఆ ప్రపోజల్స్కు ఇంకా ఆమోదం లభించలేదు. ఒకవేళ కార్పొరేషన్ ఏర్పాటైతే జీతాల చెల్లింపుల విషయంలోనూ కీలక మార్పులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు అందుతాయని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## భీంగల్ పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్యం డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 27.: భీంగల్ పట్టణకేంద్రంలో 11వ వార్డు పరిధిలో చైర్ పర్సన్ బొద్దిరె నాగమణిస్వామి ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమన్ని ప్రారంభించారు. అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం, బ్లీచింగ్ చల్లడం, ఆయిల్ బాల్స్ వేయడం వంటి పనులు చేపడుతునట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిషనర్ గంగాధర్, వైస్ చైర్ పర్సన్ లతా, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనన్ని తనిఖీ చేసిన సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లిమండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 27.: ధర్పల్లి మండలంలోని దమ్మన్న పెట్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్ వసంత సందర్శించారు. పాఠశాలల్లోని వసతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. వంట ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి, భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ సూచించారు.

## కొట్టాలపల్లిలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎంపీడీవో, సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 27.::ధర్పల్లి మండలం కొట్టాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి సర్పంచ్ భూఖ్య లతపండు ప్రారంభించారు. ప్రభుత్వ సహాయంతో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బుధవారం సామూహిక గృహప్రవేశాలు చేశారు. తమ సొంతింటి కల నెరవేర్చినందుకు రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీప, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల బహిష్కరణ ఎత్తివేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్




నేటి శుభోదయ వికారాబాద్ 27 ఫిబ్రవరి : దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జె ఎన్ యు లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన దాడిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వీసీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. గురువారం వికారాబాద్‌లోని ఎన్టిఆర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కార్యదర్శి అక్బర్ పాల్గొన్నారు. అక్బర్ మాట్లాడుతూ క్యాంపస్‌లో ముసుగులు ధరించిన వ్యక్తులు విద్యార్థులపై దాడి చేయడం దారుణమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థి నాయకులపై విధించిన బహిష్కరణను వెంటనే ఎత్తివేయాలని, రక్షణ కల్పించడంలో విఫలమైన వీసీ పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## నాయకన్ గూడెంలో పీవీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: కూసుమంచి మండల పరిధిలోని నాయకన్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన 'పీవీ (పవన్)ఫంక్షన్ హాల్'ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న, సూర్య కళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్, ఉపసర్పంచ్ భీష్మాచారి, మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎండి. జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలను సందర్శించిన మేరా యువ భారత్ విద్యార్థులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతీయ సామాజిక సాంస్కృతిక విభిన్న తలను , ప్రాంతీయ వైవిధ్యతను,అధ్యయన సందర్శనలో భాగంగా భారత ప్రభుత్వ యువజనవ్యవహారాలు, క్రీడల శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న మేరాయువ భారత్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని వివిధ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల 37 మంది విద్యార్థబృందం ఖమ్మం ఎస్.ఆర్.బి.జి.ఎన్ ఆర్ కళాశాలను శుక్రవారం సందర్శించారు. చరిత్ర విభాగ మ్యూజి యంలోని,మానవ శిలాజాలను, దర్శించారు.ఈసందర్భంగా కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రమాసత్యవతి వారికి ఆహ్వానం పలికారు.ఈనెల 24న ప్రారంభమైన ఖమ్మం జిల్లా క్షేత్ర సందర్శన లో భాగంగా పులిగుండాల, ఎకో టూరిజం ప్రాజెక్టు కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు.ఈనెల 28తో పర్యటన ముగుస్తుందని ఖమ్మం జిల్లా మేరాయువభారత్ జిల్లా పర్యవేక్షణాధికారి భాను చందర్ తెలిపారు.కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు నాగలక్ష్మి,అజిత్,వీరన్న,కె.శ్రీనివాస్, సమన్వయకర్త డాక్టర్ వై.రవివర్ధన్, డాక్టర్ వేణుమాధవ్, పి.నరసింహారావు,ఎం.వి.రమణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

### గర్భిణీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని విశ్రాంత సిడిపిఓ ఉషారాణి, ఉదయశ్రీ, శివమ్మ గర్భిణీలను కోరారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తూరు -2 కేంద్రములో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీలకు ఘనంగా శ్రీమంతం నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయిని వాసిరెడ్డి శ్రీవెంకట నాగమణి అధ్యక్షతన సామూహిక శ్రీమంతాలు నిర్వహించగా అతిధులుగా హాజరైన విశ్రాంత సీడిపిఓలు ఉషారాణి, ఉదయశ్రీ, శివమ్మ లు కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు చేసి, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. పలు అంగన్వాడీ కేంద్రములకు ఫర్నిచర్ సమకూర్చి, సామూహిక శ్రీమంతాలు నిర్వహిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్త్రీ శిశు సంక్షేమశాఖ చరిత్ర లోలిఖించదగినవని ఉషారాణి, ఉదయశ్రీ, శివమ్మ ల ప్రశంసించారు. కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, అంగన్వాడీ ఆయా సీతమ్మ,స్వతంత్ర భారతి, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



# భూదాన భూములు నిరుపేదలకే దక్కాలి

### ముగ్గురు మంత్రుల దాష్టికానికి పేదలు బలి

### బుల్డోజర్ల రాజ్యాన్ని రేవంత్ తెస్తున్నాడు

### మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: దశాబ్ద కాలం కిందట నుండి గూడు లేని పేదలందరూ కలిసి భూదాన భూముల్లో ఇల్లు నిర్మించుకుంటే వారికి కనీస వసతులు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, అప్పజెప్పక పోగా ఆ భూమి నుండి పేదలను ఖాళీ చేయించి పెద్దలకు అప్పజెప్పే దురుద్దేశంతో పేదలపై ప్రభుత్వం, పోలీస్ వీరుచుకుపడటం ఏమిటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి ఏం లాభమని ప్రశ్నించారు, పేదలకు ఇల్లు ఇస్తానని ఎన్నికల నాడు హామీ ఇచ్చి ఉన్న ఇల్లులు కూల్చడం ఏమిటని ఆయన మండిపడ్డారు. కనీసం పేదలకు నోటీసులైన ఇచ్చారా, అని ప్రశ్నించారు దశాబ్దాల కాలంగా నివాసం ఏర్పాటు చేసుకుని చిన్నాచిత పనులతో కుటుంబాలు పోషణం చేసుకుంటున్నా పేదల జీవితాలని బుగ్గి చేసే అధికారం మీకు ఎవరిచ్చారు అని ఆయన అన్నారు ప్రభుత్వ చర్య పేదలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. అక్రమాలు చేసిన వారిని పట్టుకుని శిక్షించాలి ప్రభుత్వం పాలకులు అక్రమాలకు బలమైన బాధితులను ఎందుకు శిక్షించారాని ప్రశ్నించారు. భూదాన బోర్డు భూములు పేదలకు వ్యవసాయ నివాస యోగ్యత కోసమే ఇవ్వాలని అలాంటి భూముల్లో పేదలు నివాసం ఏర్పాటు చేసుకుంటే వారిపై కక్ష కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ దాష్టికానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు. భూదాన ఇళ్ల స్థలాల బాధితులకు అక్కడే డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణ సాయం కింద ఐదు లక్షల రూపాయలు బాధితులకు అంద జేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య, సివైపుల్లయ్య, జి.రామయ్య, ఆవుల అశోక్, కొల్లేటి నాగేశ్వరరావు, బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, ఏ వెంకన్న, శిరోమణి, ఝాన్సీ, మంగతాయి, ఎం నాగేశ్వరరావు, కమ్మకోటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, కే శ్రీను, లాజర్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల మీద రాజకీయం చేసే వాళ్లకు ఈ రోజు చరిత్రే సమాధానం చెప్పింది




రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(నేటి శుభోదయ):కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 'లిక్కర్ కుంభకోణం' అనే పేరుతో కూల్చివేయబడింది.ఆ కుట్రకు తప్పుడు కేసుకు రాజకీయంగా నష్టపోయింది మాత్రం శాసనసభ,లోక్‌సభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితియే.ఈ రోజు న్యాయస్థానంలో కవితకు న్యాయం లభించింది.అదే విధంగా మా బిఆర్ఎస్ నాయకులపై నమోదు చేసిన ప్రతి కేసు కూడా రాజకీయ కుట్రతో,అబద్ధాల పునాదిపై,కట్టుకథలుగా తయారైనవేనని తుదకు నిరూపితమవుతాయి.ఆ నిజం వెలుగులోకి వచ్చే వరకు,కాంగ్రెస్,భారతీయ జనతా పార్టీలు చేస్తున్న నిరాధార ఆరోపణలను వివిధ మాధ్యమాల ద్వారా నడిపిస్తున్న ప్రచార విచారణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మనము చూస్తూనే ఉండాల్సి వస్తుంది.దురదృష్టవశాత్తు,ఇది ఇప్పుడు నవభారతంలో లో సాధారణ దృశ్యంగా మారింది.ఇక్కడ ఆధారాల స్థానంలో ఆరోపణలు నిలుస్తున్నాయి,న్యాయ ప్రక్రియకు బదులుగా మాధ్యమాల కథనాలను రుద్దే ప్రయత్నం జరుగుతోంది.కానీ చివరికి,న్యాయమే విజయం సాధిస్తుంది.

## శ్రీ లక్ష్మీనరసింహ ఫాస్ట్ ఫుడ్-టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్ల శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీలక్ష్మినర్సింహ ఫాస్ట్ ఫుడ్ అండ్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సర్పంచ్ చేపంగి ప్రవీణ్, దాంతోజు నర్సింహ చారి, కేజే ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## శాంతినగర్ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పలకలు బ్యాగ్స్ పంపిణీ

### నిరుపయోగంగా ఉన్న బోరు పునరుద్ధరణ

### అంగన్వాడీ కేంద్రానికి కిటికీలు వితరణ



వైరా, నేటి శుభోదయ ::: వైరా లోని శాంతినగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు, స్కూల్ బ్యాగ్స్ శుక్రవారం అందించారు. అంగన్వాడి కేంద్రానికి కిటికీలు లేని కారణంగా అవసర నిమిత్తం నాలుగు కిటికీలను అందించారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోరును అధికారులతో మాట్లాడి పునరుద్ధరించారు. బోర్న్ ప్రొద్దురించటం పట్ల ఆ వార్డు ప్రజలు కౌన్సిలర్ వరలక్ష్మిని శ్యాం బాబు అభినందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి మాట్లాడుతూ 20 వార్డులో కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తామని వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ రహదారుల మరమ్మత్తు చేయించుట తన ముఖ్య ఉద్దేశం అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి బజారులో చెత్తాచెదారం పడవేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజు పర్యటిస్తానని వార్డు సమస్యలను దగ్గరుండి చూసి పరిష్కరించే విధంగా ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు,20వ వార్డు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ బిఖ్య, ఎస్ కే రహీం, పండు, ఎస్కే రజిద్, గుగులోతు లక్ష్మీబాయి, దుర్గా ,విజయ్ ,గడ సందుల దర్గయ్య, తేజ రవి తేజ, సైదులు, కొమ్ము భాస్కర్, భానోత్ బావ సింగ్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ పరిశోధన లో మహిళల పాత్ర కీలకం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇరవై ఒకటో శతాబ్దిలో సైన్స్ పరిశోధన లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ హరితలక్కరాజు అన్నారు. శుక్రవారం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. చంద్రయాన్ లో మహిళా శాస్త్రవేత్తలకు ప్రాధాన్యతను కల్పించడం లో మహిళల మేధోపర శక్తి నిరూపితమైనదని తెలిపారు.ప్రస్తుత కృతిమ మేధోయుగం లో సైన్స్ పరిశోధనల తీరు మారుతున్నదని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వెల్లడించారు. ప్రిన్సిపాల్ జాకిరుల్లా మాట్లాడుతూ పరిశోధన లేకపోతే సైన్స్ కి అర్థం లేదని , విద్యార్థులకు జాతీయంగా, అంతర్జాతీయంగా అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఇటీవల ఫిజిక్స్ విభాగం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశ్నాపత్రాలు అందజేశారు. కార్యకమంలో ఫిజిక్స్ విభాగాధిపతి, డాక్టర్ పి.అనిత, కార్యక్రమకన్వీనర్ సూరేపల్లి రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, విభాగ అధ్యాపకులు డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ కిరణ్ కుమార్, రాజశేఖర్,ధర్మయ్య, అనురాధ వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు వెలుగుమట్లలో ఈటెల రాజేందర్ పర్యటన

ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల భూబాధితులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ,మల్కాజిగిరి లోకసభ సభ్యులు ఈటెల రాజేందర్ శనివారం ఉదయం 11 గంటలకు ఖమ్మం రానున్నారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఈటెల రాజేందర్ బాధితులతో ముఖాముఖి సమావేశం కానున్నారు. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అడిగి తెలుసుకుంటారు. పార్టీ పక్షాన బాధితులకు అండగా ఉంటామని కొండంత ధైర్యాన్ని నింపనున్నారు. వారికి చట్టబద్ధంగా పూర్తి న్యాయం జరిగేలా అవసరమైన అన్ని వేదికలపైనా పోరాటానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేయనున్నారు. అడుగడుగునా బాధితులకు రక్షణ కవచంలా నిలబడతామని ప్రకటించనున్నారు. బాధితుల పక్షాన నిలబడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు కోటేశ్వరరావు కోరారు.

# భక్తులకు శుభవార్త

### ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తులకు ఇంట్టి వద్దనే అందజేయాలని ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం నిర్ణయించింది. మార్చి 27 న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీరామనవమి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని భక్తుల కొరకు దేవదాయ శాఖ సహకారంతో ఇంటి వద్దకు కళ్యాణ తలంబ్రాలను చేరవేయబడునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఆన్లైన్లో ఊఊ.స్త్రంతీ-ఎశ్రీశీస్త్రఱర్‌ఱఎం.స్త్రశీజ.ఱఅ నందు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్గో సెంటర్లయందు 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా బుక్ చేసుకున్న తలంబ్రాలను కళ్యాణోత్సవం అనంతరం భక్తుల ఇంటి వద్దకే చేరవేయబడునని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఖమ్మం కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఆర్.ఎం. యు. రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ శ్యామలాదేవి మరియు కార్గో సిబ్బంది పాల్గొన్నారు. బుకింగ్ వివరాలకు ఖమ్మం: 9154298583 మధిర అండ్ సత్తుపల్లి 9154298585 కొత్తగూడెం మరియు ఇల్లందు:9154298582 భద్రాచలం, మణుగూరు: 9154298586 సంప్రదించగలరని తెలిపారు.

## అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: దమ్మపేట మండలం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు నిర్వహించారు. దమ్మపేట మండలం లోని పూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాల (జీపిఎస్) కాం పౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల క మ్యూనిటీ భవనం, టీడ బ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్వారిగూడెం పంచా యతీ పరిధిలోని సుధాపల్లి గ్రామం లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థా పన నిర్వహించారు. రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాతలచ్చా పురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జమేదార్ బంజర పంచాయతీ గుర్వా యిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## 7వ వార్డులో యుద్ధప్రతిపాది కన డ్రైనేజీ పనులు



### కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ చొరవ
### ప్రజల వెంటే కౌన్సిలర్ కొల్లి రవికిరణ్
### క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన
### హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

అశ్వరావుపేట,నేటి శుభోదయం ::: అశ్వారావుపేట మున్సిపాలిటీ పరి ధిలోని 7వ వార్డులో గత రెండు రో జులుగా కురిసిన భారీ వర్షాల కార ణంగా తలెత్తిన ప్రజా సమస్యలపై స్థానిక కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ ప్ర త్యేక దృష్టి సారించారు. వర్షపు నీ రు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందు లు పడకుండా ఉండేందుకు ఆయ న తక్షణ చర్యలు చేపట్టారు ముఖ్యంగా వార్డులోని లోతట్టు ప్రాం తాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు జేసీబీ సహాయం తో డ్రైనేజీలను క్లీన్ చేయించారు. నీటి ప్రవాహం సజావుగా సాగేలా అవసరమైన చోట్ల కొత్తగా సిమెంట్ పైపులను (తురలు) వేయించి రహ దారి సమస్యను పరిష్కరించారు. వర్షంతగ్గుముఖంపట్టగానే స్వయం గాక్షేత్రస్థాయిలో పర్యటించి పనుల ను దగ్గరుండి పర్యవేక్షించిన కౌన్సి లర్ చొరవపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్య తని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా కొల్లి రవికిరణ్ పేర్కొన్నారు.

## అనసూయమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన కాసాని నాగ శేష పద్మ

### అనాథల పాలిట 'అమ్మ' అనసూయమ్మ ఇకలేరు
### అమ్మా సేవా సదన్' నిర్వా హ కురాలి మృతిపై మిన్నంటిన రోదనలు



అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: నిరాశ్రయులైన వందలాది మంది వృద్ధులకు నీడకల్పించి, వారి పాలిటకల్పవల్లిగా నిలిచి న 'అమ్మా సేవా సదన్' వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కూరపాటి అనసూయ (75) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. సేవా పథంలో అలుపెరగ ని ప్రస్థానం అనసూయమ్మ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారు. దిక్కులేని వృద్ధులను అ క్కున చేర్చుకుని, వారికి కావాల్సిన వసతి, భోజనం, వైద్య స దుపాయాలను కల్పిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు.ఆమె మృతి తో అమ్మా సేవా సదన్ ఆశ్రమ వాసులు తమ కన్నతల్లిని కోల్పోయా మని కన్నీరు మున్నీరవుతున్నారు. ఆమె సేవలను గుర్తించిన పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు ఆమె మరణం సమాజానికి తీ రనిలోటు అని పేర్కొన్నారు. అన సూయమ్మ మరణవార్త తెలియగానే కాసాని నాగ శేష పద్మ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "అనసూయమ్మ కేవలం ఒక ఆశ్రమ నిర్వాహకురాలే కాదు, వందలాది మందికి తల్లి ప్రేమను పంచిన గొప్ప మాతృమూర్తి ఆమె ఆశ యాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ గా కవంపల్లి సత్యనారాయణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27 :): గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నూతన నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే మార్చి 10 తేదీన చలో ఎల్బీ స్టేడియం వేదికగా సత్యనారాయణ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం కోసం ఎలా చేద్దం అనేదానిపైన విస్తృతంగా విశ్లేషణ జరిపి. అందరు అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ మరియు వైస్ చైర్మన్ వత్తుల నారాయణ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లెపాక జంగయ్య, ఎమ్, ఎమ్.సీ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వెలుగుమట్ల పేదల గుడిసెలను కూల్చివేయటాన్ని ఖండించిన సిపిఎం




అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: దమ్మపేట మండలం లోని సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ శుక్రవారం మండల కార్యదర్శి మో రంపూడి శ్రీనివాసరావు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. పార్టీ కార్యాలయం సుందరయ్య భవనం లో మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణం లో వెలుగుమట్ల ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలగుడిసెలను కూల్చివేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికీ కూల్చివేసిన స్థలములోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు తక్షణం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశా రు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో గత పది సంవత్సరాల నుండి నివా సం ఉంటున్న పేదలను వారి నివా సాలను దుర్మార్గంగా నోటీసులు కూ డా ఇవ్వకుండా మూడు జిల్లాల పోలీ సులను దింపి యుద్ధ వాతావరణం సృష్టించి నిరుపేదల గుడిసెలను తొ లగించడం అమానుషం దుర్మార్గమని అన్నారు. ఈ భూములు భూదాన్ భూములు అయినప్పుడు అర్హులై న పేదలకు ఎందుకు ఇవ్వకూడద ని ప్రశ్నించారు. గతంలో అమాయకు లైన ప్రజలను కొంతమంది మోసం చేసి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని డ బ్బులు వసూలు చేశారని అంటు న్నారు. ఇట్టి విషయాన్ని విచారణ జరిపించి అటువంటి దళారులను శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్మార్గమైన చర్యలు చేపట్టకూడదని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని, వెంటనే అర్హులైన పేదలకు కూల్చివేసిన ప్రాంతంలోనే డ బల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్ర ప్రభు త్వం కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొలిక్కిపోగు శ్రీని వాసరావు, చెన్ను బోయిన బ్రహ్మ య్య, కే శ్రీనివాసరావు, వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతీయ విశ్వ విద్యాలయాల్లోని కళాశాలల యువత లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, పార్లమెంటరీ విధానాల పైన అవగాహనా పెంపొందించేందుకు మార్చి 2న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు 18-25 సంవత్సరాల వయసు గల విద్యార్థినులు మై భారత్ పోర్టల్ లో తమ దరఖాస్తు పారాలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే విద్యార్థినులు తమ కళాశాల నుండి బోనఫైడ్ పత్రాన్ని సమర్పించిన తదుపరి ఈ పోటీలలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ ఫెడ్ ను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర

### ఓ ప్రైవేట్ కంపెని ని ప్రోత్సహిస్తున్న అధికారులు
### ఆందోళన వ్యక్తం చేస్తున్న సాగుదారులు
### 12 అంశాలు ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయిల్ ఫాం గ్రోయర్స్ సొసైటీ బాధ్యులు



అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: తెలంగాణ ఆయిల్ ఫెడ్ ను అస్థిర పరిచి,దేశం లోని ఆయిల్ పామ్ వ్యవస్థను, రైతులను నష్టపరిచేందుకు తెలంగాణ లోని ప్రైవేటు ఆ యిల్ పామ్ కంపెనీలు కుట్ర పన్ను తున్నాయని,ఈ కంపెనీ యజమానులుకు పలువురు అధికారులు అ ధినేతలు అండదండలు మెండు గా ఉన్నాయని, పామాయిల్ సాగుదా రులకు ఏ చిన్న నష్టం వచ్చినా సహించేది లేదని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాంగ్రోయర్స్ అధ్యక్ష, కార్యదర్శు లు తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు 12 అంశాలు పై వారి అనుమానాలు ను రైతులుకు జరిగే నష్టాన్ని ఏకరువు పెట్టారు. ఈక్రమంలో అంశాలతో కూ డిన లేఖను విడుదల చేసారు.తెలంగాణ హైకోర్టు లో తెలంగాణ లోని ఫ్యాక్టరీ జోన్స్ కేటాయించబడిన 13 ప్రైవేటు ఆయిల్ పామ్ కం పె నీస్ అన్ని కలిసి రిట్ పిటిషన్ నం: డబ్లూపి 3736/2026తేదీ 05-02-2026 న ఆయిల్ పామ్ గెలలు కొనుగోలుకు కొలబద్ద అయిన ఓఈఆర్ నిర్ధారించే పద్ధతిని మా ర్చమని కేసు వేశారు.ఈపద్ధతి ని మారిస్తే రైతుల కు ప్రైవేటు కంపె నీలు తమ ఓఈఆర్ ను తక్కువ గా చూపి రైతులకు తక్కువ రేటు చెల్లించే ప్రమాదం ఉంది. ఇదే విషయం పై గత 10 సంవత్సరాల నుం డి అప్పారావుపేట, అశ్వారావుపేట ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రైవేటు కంపెనీస్ తో కుమ్మక్కు అయి ఓఈ ఆర్ ను తక్కువుగా చూపి రైతుల ను నష్టపరిస్తున్నారు అని మేము పోరాటం చేస్తున్నాము. మా పోరాట ఫలితంగా విచారణ జరిపినా నివేదికను ఇప్పటి వరకు బయట పెట్టలేదు. మరో విచిత్రకమైన విషయం ఏమిటే అంటే ఈ 13 ప్రైవేటు కంపెనీస్ లోజోన్ అలోకే షన్ లో ఒక్కో కంపెనీకి ఒక జిల్లా కేటాయించి 7 జిల్లాలు కేటాయింప బడిన, ఆయిల్ ఫెడ్ అన్ని ఫ్యాక్టరీ స్ కన్స్ట్రక్షన్ ఆపరేషన్ మెయింటెన్ న్స్ టెండర్లు ఏకైక కంపెనీప్రీ యూనిక్ కే చెందే చేయడు. గత 6 సంవత్స రాలనుండి మా అసోసియేషన్ ఆ యిల్ఫెడ్ కు కాంపిటీటర్ అయిన ప్రీ యూనిక్ కు ఏక పక్షం గా టెండ ర్లు ద్వారా గవర్నమెంట్ ఫ్యాక్టరీ ఆపరేషన్స్ అప్పగించటం వలన సంస్థకు, తద్వారా ఆయిల్ పామ్ రైతాంగానికి నష్టం జరుగుతుంది అని హెచ్చరిస్తూనే ఉన్నాము. ఇ ప్పుడు అదే ప్రీ యూనిక్ గవర్నమెం ట్ పై కేసు వేయటం దానికిసాక్ష్యం. వెంటనే ఆయిల్ఫెడ్ టెండర్ల కేటా యంపు ఏకపక్షం గా ఇవ్వటం వెనుక ఎవరు ఉన్నారో తేల్చడానికి విచా రణ చేపట్టాలి.ఈ అసోసియేషన్ ఈ ప్రీ యూనిక్ ను కొందరు తెరవెనక ఉండి ప్రోచహిస్తున్నారు అని ఎప్పటినుండో ఆరోపిస్తున్నాము. గవర్నమెంట్ కు,ఆయిల్ పామ్ రైతాంగానికి వ్యతిరేకం గా వ్యవహ రిస్తున్న ప్రీ యూనిక్ కు కేటాయిం చిన అన్ని ఆయిల్ ఫెడ్ కాంట్రాక్ట్స్ ను రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము. గత రెండు రోజులుగా ఆయిల్ పామ్ నర్సరీస్ పరిశీలిస్తు న్న ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఆయిల్ పామ్ నర్సరీ లో మొక్కల పెంపకం గురించి విలేకర్లు తో మాట్లాడుతూ నాణ్యత -- పారదర్శకత -- రైతు శ్రేయస్సు అనేది ఆయిల్ ఫెడ్ నినాదం అని చెప్పారు. కానీ ఆయిల్ పామ్ రై తులకు ఆయిల్ పామ్ నర్సరీ చూ సేందుకు అనుమతి ఇవ్వమని ఆ యిల్ ఫెడ్ ఎండీ,జీఎం , చైర్మన్ ల కు రెండ్ సార్లు లెటర్స్ వ్రాసినా ఇ ప్పటివరకు స్పందించ లేదు. మరి చైర్మన్ గారికి అంత నాణ్యత తో పెంచే నర్సరీ రైతులకు చూపించ టానికిఎందుకుభయపడుతు న్నా రో? ఇన్ని రోజులు అసలు ఆయిల్ పామ్ లోఅసలువంధ్యత (హాఫ్టై ప్ )మొక్కలు ఉండవుఅని వాదిం చే ఆయిల్ పామ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇప్పటి వరకు 29,000 హాఫ్ టైప్ మొక్కలు ఆయిల్ ఫెడ్ జేసీబు లతో తొలగించారు అని వారు చెప్పటం సంతోషం. ఇంకా ఇలా పీకాల్సిన తోటలు చాలా ఉన్నాయి అని వారు గుర్తుంచుకోవాలి. బాధిత రైతులు ఎన్ని దర ఖాస్తులు ఇచ్చినా కోర్టునుండి డైరెక్ష న్స్ వచ్చినా స్పందించని ఆయిల్ ఫెడ్ చర్యలను సమర్థించి ఇప్పుడు రైతు శ్రేయస్సు గురించి మాట్లాడ టం హాస్యాస్పదం. అప్పటి మొక్కల పెంపకం లో అవినీతికి పాల్పడిన అధికారులు, కాంట్రాక్టర్స్ మీద విచారణ జరిపి రైతులకు కల్తీ మొక్కలు ఇచ్చినందుకు శిక్షించమని గత మూడు సంవత్సరాల నుండి మేము డిమాండ్ చేస్తూంటే అప్పుడు అసలు కల్తీ మొక్కలు లేవుఅని ఈరోజు వి చిత్రంగా కల్తీ మొక్కల బాధ్యులు అయిన అధికారులు మీద చర్యలు తీసుకోవాలి అనేమాటవారి నోటి నుండి రావటం లో అర్థం ఏమిటో ? హాఫ్ టైప్ మొక్కల విషయం లో ఇప్పటికి ఆయిల్ ఫెడ్ తీరు మార లేదు.ఉదాహరణ కి పాలడుగు నర్సరీ లో రిజక్ట్ చేసి ప్రక్కన పెట్టిన 70 వేల మొక్కలను కల్లింగ్ చేయకుండా వాటిని వేల్పులపల్లి నర్సరీ కి తరలించి గ్రోత్ ప్రమోటర్స్ కొట్టి రైతులకు అంటగట్టాలి అనే ప్రయ త్నం. ఆయిల్ ఫెడ్ లో మార్పు రాలేదు. రైతు శ్రేయస్సు గురించి పట్ట దు అనేది దీనితో మరో సారి రుజు వు అయ్యింది.గిరిజన ప్రాంతం లో ఆయిల్ పామ్ సాగుకు అనుకూ లం ఐనా భూములు ఉన్నా వాటికి సరి అయిన డాక్యుమెంట్స్ లేని రై తులకు, ధరణి లో తప్పుల వలన రైతులు ఇబ్బంది పడుతున్నారు అ ని 2022 లోనే మంత్రులకు విన్నవిస్తే గత ప్రభుత్వం లోనే ఆదేశాలు జారీ అయ్యాయి. దాన్ని వక్రీకరించి చెప్పటం హాస్యాస్పదం. ఆయిల్ పా మ్ తోటల్లో విద్యుత్ లైన్ ల తొలిగింపు, గురించి గ్రోయర్స్ సోసైటీ 2022 లో నాటి వ్యవసాయ మం త్రి కి రైతుల పంటల కు నష్టం కలిగించే విద్యుత్ లైన్లను ఎలెక్ట్రిక్ కం పెనీ వారికి అప్లికేషన్ పెట్టి రైతు స్వంత ఖర్చు తో లైన్ షిఫ్ట్ చేసు కునే వెసులుబాటు విద్యుత్ చట్టం లో ఉందిఅని విన్నవించి కొత్తగూ డెం విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ వద్ద కూడా ఆయిల్ పామ్ రైతుల తరుపున కృషి చేశాముదాని ఫలి తమే ఇప్పుడు వచ్చిన సౌలభ్యం, అంతే తప్ప దీనిలో మరెవరి కృషి లేదు.ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీస్ ద్వారా వచ్చే సీఎస్ఆర్ ఫండ్స్ ఈ ఫ్యాక్టరీ జోన్స్ లో ఆయిల్ పామ్ రైతుల కు ఉపయోగపడే రహదారుల అభవృద్ధికి వేయించమని చాలాకాలంగా పోరాడుతున్నాం. ఈఫండ్స్ ను ఇతర జిల్లాలకు తరలించుకు పోతుంటే ప్రశ్నించే వారే లేరు.ఈ ఫండ్స్ స్కామ్ విషయం మేము ఆర్టీఐ ద్వారా బయటికి తెచ్చిన తరువాత కొద్దీ మొత్తం ఈ ప్రాంతంలో కేటా యించిన మాట మీకు విదితమే. అ యినా ఇప్పటికి వివక్ష కొనసాగు తోంది. ఆయిల్ఫెడ్ ఆయిల్ పామ్ కలెక్షన్ సెంటర్స్ కుంభకోణం వర్ణిం చలేనిది ఆయిల్ఫెడ్ ఎలాంటి టెండర్లు లేకుండా కొందరు పార్టీ కార్యకర్త లకు పునరావాసంలా వారికి ఇష్టం వచ్చినా వారికి కలెక్షన్ సెంటర్స్ ఇచ్చి పక్క రాష్ట్రాలనుండి దొంగ ఫ్రూట్ కొనటానికి, ఫ్రూట్ రాకున్నా వచ్చినట్లు దొంగ కాటా వేయటం, దమ్మపేట లో ఫ్రూట్ లోడ్ చేసి ములకలపల్లి నుండి వచ్చినట్లు ట్రాన్స్పోర్ట్ చార్జెస్ తీసుకోవటం లాంటి అక్రుచాలకు నిలయం గా మారాయి. ఈపద్ధతి మార్చి ఎఫ్పీఓ, కోఆపరేటివ్ యూనియన్స్, ఫార్మర్ అసోసియేషన్స్, వుమెన్ గ్రూప్ కు కేటాయించి స్థానిక యువతకు ఉ పాధి అవకాశాలు కల్పించాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పామాయిల్ రైతులు కారం శ్రీరాములు, చెలికాని సూరిబాబు, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కలపాల భద్రయ్య, తలసీల ప్రసాద్, దండు రామరాజు, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా

### భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి
### కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు
### వామపక్షాల పోరాట ఫలితంగా నే ఖమ్మం లో కాలనీ ల ఏర్పాటు
### నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష రూపాయలు ప్రకటించాలి
### ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి
### విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలు నున్నా నాగేశ్వరరావు, దండి సురేష్, ఆవునూరి మధు, గోకినేపల్లి వెంకటేశ్వర్లు






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ళ కూల్చి వేత సందర్భంగా ఎటువంటి నోటిసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను,వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాజ్రాయిల్ పై ఇజ్రాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు.వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్దీ కరించడం లేదని ధ్వజమెత్తారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్ల నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు. ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



### కమ్యూనిస్టుల చరిత్ర పిల్ల కాకులకు ఎం తెలుసు

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి,ముదిగొండ భూపోరాటం వంటి మహత్తర పోరాటాల ద్వారా పేదలకు ఇళ్లు, స్థలాలు,భూములు సాధించినటువంటి కమ్యూనిస్టు పార్టీల చరిత్ర యూ ట్యూబ్, వెబ్ పెయిడ్ బ్యాచ్ కు ఏం తెలుస్తుందని వామ పక్షనేతలు మండి పడ్డారు.



వామ పక్షాల పోరాటాలు లేకుండా వాళ్ళు మరణించ కుండా,దెబ్బలు తినకుండా,నిర్బందింప పడకుండా ఖమ్మం నగరంలో నీ పేదలు నివసించే రామనగుట్ట, దానవాయిగూడెం, రామన్నపేట,అగ్రహారం, దంస లాపురం, వై ఎస్ ఆర్ కాలనీ వంటి కాలనీలు ఏర్పడ లేదని తెలిపారు.ఇందిరమ్మ పథకం కూడా తమ పోరాటాల వల్లనే వచ్చిందన్నారు.అటువంటి వామపక్ష పార్టీలపై యూట్యూబ్ వెబ్ ఛానల్ ఎల్లో జర్నలిస్టులు కొంత మంది కారుకూతలు తమ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.చరిత్ర తెలియక పోతే తెలుసుకొని ప్రచారం చేయాలని,అంతేకాని ప్యాకేజీ లు తీసుకొని జర్నలిజం విలువలు దిగజార్చ వద్దన్నారు. లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం జేబుతారన్నారు.

### ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రభాల్గాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు వై.విక్రం,మేకల శ్రీనివాస్,ఆవుల అశోక్ ,పాముల మోహన్, రాజు,జి.మస్తాన్, శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న కరీంనగర్ లో ఉద్యమ కారుల కృతజ్ఞతా సదస్సు ను విజయవంతం చెయ్యండి




మంథని, ఫిబ్రవరి - 27 నేటి శుభోదయ: మార్చి 1న కరీంనగర్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమ కారుల కృతజ్ఞతా సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంథని నియోజక వర్గం ఇంచార్జ్ గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారులకు బాసటగా నిలుస్తామని ప్రజా ప్రభుత్వం హామీ ఇవ్వడం హర్షనీయమని, ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి ప్రభుత్వం వెంటనే సంక్షేమ పథకాలు అందించాలని, ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై కరీంనగర్ లో కృతజ్ఞతా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, ఈ సదస్సు కరీంనగర్ లోని అమరవీరుల స్తూపం నుండి ప్రెస్ భవన్ వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క ఉద్యమకారుడు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మంథని విజయ్ కుమార్, గుర్రం దేవేందర్,రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్,మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, ఉపాధ్యక్షుడు కొండల సమ్మయ్య సీనియర్ ఉద్యమ నాయకుడు రొడ్డ లింగయ్య జమ్మిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఆలయాలే ఆధ్యాత్మిక దిక్సూచి

**- అంజయ్య యాదవ్**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పోమాల్‌పల్లి--కొండారెడ్డి పల్లి గ్రామాల సమీపంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి గుట్టపై ఉన్న శివాలయంలో విగ్రహమూర్తుల పునఃప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, ఆలయాలు గ్రామ సమాజానికి కేవలం ఆరాధనా స్థలాలు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు, సాంప్రదాయ పరిరక్షణకు, సంస్కృతి కొనసాగింపుకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామాల్లో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో పరస్పర సహకార భావన పెరుగుతుందని, యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్యా, ఆధ్యాత్మిక రంగాల్లో సమన్వయం అవసరమని ఆయన సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే

**వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ,**



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 27:: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం కళ్యాణ లక్ష్మి కింద కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్,మక్త గూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు,కాట్న పాండు,ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు అమ్మాయిల వివాహానికి ఆర్థిక సహాయం అందించే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కొత్తూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు చెక్కులు అందుకొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు,మహిళలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఎగ్జిక్యూటివ్ సమావేశం

**- ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27:): ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఎగ్జిక్యూటివ్ సమావేశం శుక్రవారం రోజు గాంధీ భవనంలో ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నూతనంగా ఎన్నుకోబడిన ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్రంలోని ఎస్సీ వర్గాల సాధికారత,సామాజిక న్యాయం,రాజకీయ ప్రాతినిధ్యం పెంపుదలపై విస్తృతంగా చర్చ జరిగింది.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేయాలని,ప్రతి మండలంలో చురుకైన కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకత్వం సూచించింది.ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు,నియోజకవర్గ ఇన్‌చార్జీలు,మండల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రేపు అనగా 10వ తేదీన తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా మాట్లాడుతూ,10వ తేదీన జరగబోయే ప్రమాణ స్వీకార కార్యక్రమం చారిత్రాత్మకంగా నిలిచేలా భారీ ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు గాంధీభవన్‌కు తరలివచ్చేలా సమన్వయం చేయాలని పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం నుండి ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీధర్,ఉపాధ్యక్షులు నారాయణ,ఎర్ర నవీన్ మరియు ఇతర నాయకులు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.సమావేశం చివరలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ వర్గాల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించి,త్వరలోనే జిల్లా వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు.

## విద్యా రంగపరిరక్షణ,ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా తెలంగాణ విద్యా విధానం నివేదిక

**- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**

**తపస్ రాజేంద్ర నగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ.**



రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(నేటి శుభోదయ):విద్యా రంగ పరిరక్షణ,ఉపాధ్యాయ గౌరవానికి భంగం కలిగించేలా తెలంగాణ విద్యా విధానం నివేదిక ఉందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాజేంద్ర నగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యా కమిషన్ చైర్మన్ సమర్పించిన నివేదికలో "టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని పతాక శీర్షికగా ప్రచురించడం జరిగిందన్నారు. ఈ అంశం అత్యంత ఆక్షేపణీయమైనది.ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసేదిగా భావిస్తున్నాము.ఇలాంటి ప్రకటనలు సమర్థనీయం కాదు.విద్యా కమిషన్ పరిధిలో లేని అంశాన్ని ఈ విధంగా ప్రస్తావించడం సముచితం కాదు.విద్యా కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి,పాఠశాలల పరిస్థితులపై,విద్యార్థుల అభివృద్ధి మార్గాలపై,విద్యా ప్రమాణాల పెంపుపై,విద్యా రంగ పురోగతిపై సూచనలు,సిఫార్సులు ఇవ్వడం కావాలి.కానీ ఉపాధ్యాయుల జీతభత్యాల అంశాన్ని ప్రతికూలంగా ప్రమోషన్స్ గురించి,ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేయనున్నా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు రవాణా తల్లి తండ్రులు భరించేలా ప్రతిపాదించడం ప్రైవేట్ ను ప్రోత్సహించినట్లుగా ఉంది.ఇంకా అనేక అంశాలు పూర్తిగా పరిశీంచి ప్రభుత్వానికి సంఘ పక్షాన సూచనలు చేస్తామని తెలిపారు.విద్యా రంగ పరిరక్షణ కు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడబడే తెలంగాణ విద్యా కమీషన్ ప్రతిపాదనలు తపస్ స్వాగతిస్తుంది.కానీ ఉపాధ్యాయ గౌరవానికి,విద్యా రంగానికి ఇబ్బందిగా ఉన్న అంశాలపై తపస్ స్పందిస్తుంది అని తెలిపారు.విద్యా కమిషన్ మన దేశ,రాష్ట్రముకు సంబందించిన మేధావుల గురించి ప్రముఖ విద్యా వేత్తల గురించి లేదా వారు ప్రస్తావన చేసిన విషయాలు ఎక్కడ ప్రస్తావన లేకుండా విదేశీయులను మేధావులుగా ప్రస్తావన చేసి దేశ గౌరవంకు అప్రతిష్ట చేసేలా చేశారు.ఇందులో డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు ప్రస్తావన చేయడం సంతోషించాల్సిన విషయంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మార్చి ఒకటిన ఖమ్మం కు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాక




ఖమ్మం, నేటి శుభోదయ ::: అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వారి స్మృతికి నివాళి అర్పిస్తూ అటల్ బిహారీ వాజ్ పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో స్థానిక కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుద్దుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి యొక్క మహోన్నత వ్యక్తిత్వం, సిద్ధాంతాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిని అందించాలని, సమాజంలో విలువలతో కూడిన రాజకీయ అవసరాన్ని ప్రజలకి తెలియజేయడానికి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో అటల్ జీ కి అక్షర నిరాజనం అనే కవితా సంకలనాన్ని ఆవిష్కరించడానికి తెలుగు బిడ్డ, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు అని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ సమరసత వేదిక కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, ప్రముఖ కవి ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవికి వాసుదేవరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఈ సభలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా ఈ సభా కార్యక్రమానికి స్వాగత కమిటీ అధ్యక్షుడిగా కాటమనేని రమేష్ వ్యవహరిస్తారన్నారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అజాతశత్రువు అయిన అటల్ జీ కి అంజలి ఘటించడానికి జాతీయవాదులు, అటల్ బిహారి వాజ్ పేయి అభిమానులు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితులకు సన్మానం అదేవిధంగా (ఘనమైన మన ఖమ్మం) నృత్య రూపకాన్ని, అటల్ జీ కి నివాళి గేయాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శి యాలగందుల మధు, పోతుల చంద్రశేఖర్, తవిడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ తరహాలో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన జారే

**తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ప్రారంభించిన ఆధునిక అంగన్వాడి కేంద్రం అశ్వారావుపేట ఎమ్మెల్యే**



దమ్మపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** జారె ఆదినారాయణ శుక్రవారం దమ్మపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదటగా మండలంలో మారుమూల అటవీ ప్రాంతం ఆదివాసిలు నివసించే పూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, ప్రభుత్వ పాఠశాల (జీపిఎస్) కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనం మరియు టీడబ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం పట్వారిగూడెం పంచాయతీ పరిధిలోని సుధాపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి




శంకుస్థాపన నిర్వహించారు. తదనంతరం రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాత లచ్చాపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జమేదార్ బంజర్ పంచాయతీ గుర్వాయిగూడెం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం దమ్మపేట మండల కేంద్రం అర్బన్ కాలనీలో పలు సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో మొదటగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులతో పాటు కూర్చొని వారితో ముచ్చటించి, చిన్నారులకు మెరుగైన ప్రీ-స్కూల్ విద్య, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి అని అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాడుబడిన భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను కూడా త్వరలోనే నూతన భవనాలు నిర్మిస్తాము అని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గల ప్రతి పాఠశాలకు మంచినీరు వసతి, ప్రహరీ, టాయిలెట్లు కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నాము అన్నారు. పిల్లలకు కు స్వీట్లు పంచి వారు చెప్పే పలు రైమ్స్ విని అభినందించారు. అర్బన్ కాలనీ ఎం.పి.పి.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ తస్లీమా, భూక్యా సంతోషి మరియు అంగన్వాడీ టీచర్లు సుమతి, గౌస్య, సీతారావమ్మ, శాంతి బేగం, పద్మ రమణ, ధనలక్ష్మి లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణను శాలువాలతో సన్మానించారు. పలువురు పలు సమస్యలపై విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి త్వరలో చేస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్ అత్తులూరి వెంకట రామారావు, కే వి సత్యనారాయణ, పందేటి పెద్ద వెంకటేశు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, చాట్ల శ్రీను, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, యార్లగడ్డ అంజయ్య, రొయ్యల కుమార్, దేవయ్య, కందుల వెంకటేశ్వరావు, వేముల శ్రీను, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి.ఈ, ఇరిగేషన్ డి.ఈ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



ఏన్కూర్, (నేటి శుభోదయ):: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏనుకూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల కన్నమ్మ (50 ) అనే మహిళ గురువారం అర్ధరాత్రి గార్ల ఒడ్డు నుండి ఏన్కూరు కాలినడకన వస్తుండగా గార్ల ఒడ్డు సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి ఎస్సై సంధ్య వెళ్లి వివరాలు సేకరించి పంచనామా నిర్వహించారు. కుమారుడు నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ మహోత్సవం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు



మంథని, ఫిబ్రవరి-27, నేటి శుభోదయ: మంథని మండలంలోని అడవిసోమనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సేగ్గం రాజేశ్ -- సబిత కుమార్తె మంథని ధరణి -విద్యాసాగర్ నూతన గృహ ప్రవేశ మహోత్సవం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ నూతన గృహం ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

**తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 24న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలగించ బడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## రైతన్న డైరీ-2026 ఆవిష్కరణ



శామీర్ పేట , ఫిబ్రవరి 27:**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఐక్స్ ) మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ సమావేశం క్రాంతి భవన్‌లో పుంజూరి చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతన్న డైరీ--2026ను ఆవిష్కరించారు. రాష్ట్ర కోశాధికారి డి.జి. నరేందర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఖరీఫ్--రబీ సీజన్ల పంటల సాగు విధానాలు, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ వంటి అంశాలతో డైరీ రైతులకు మార్గదర్శకంగా



ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర విత్తన ముసాయిదా చట్టం--2025, విద్యుత్ సవరణ చట్టం--2025లపై సవరణ సూచనలు పంపాలని నిర్ణయించినట్లు చెప్పారు. రైతుబంధు, రైతు బీమా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం షామీర్పేట్ వ్యవసాయదారుల సేవా సహకార సంఘం కార్యాలయంలో మూడ్చింతలపల్లి రైతు ఇలా సాగరం సత్యనారాయణ చేతులమీదుగా డైరీ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో నిమ్మల నరసింహ, డి. జంగయ్య, సామల వెంకట్ రెడ్డి, డి.జి. సాయిలు గౌడ్, బాలన్నగారి రాజిరెడ్డి, చీర్ల కౌసల్య, పి. చంద్రయ్య, పెరుమాండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు. 27ఎస్ ఎమ్ పి టి రైతన్న డైరీ ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## విజయ్ దేవరకొండ రష్మిక మందాన పెళ్లి చేసుకుని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న వాళ్లకు అభిమానుల గణ స్వాగతం



రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(నేటి శుభోదయ): ప్రముఖ హీరో విజయ్ దేవరకొండ,రష్మిక మందాన రాజస్థాన్లో అతికొద్ది కుటుంబ సభ్యుల మధ్యలో వివాహం చేసుకొని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకోవడం జరిగింది. అనంతరం విజయ్ దేవరకొండ,రష్మిక మందాన అభిమానులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు తండోపతండాలుగా విచ్చేసి గణసాగతం పలకడం జరిగింది.దీంతో విజయ్ దేవరకొండ అభిమానులకు అభివాదం చేసి తన స్వగృహానికి వెలుపడం జరిగింది.

## మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులపంపిణీ





నేటి శుభోదయ వికారాబాద్ 27ఫిబ్రవరి : వికారాబాద్ పట్టణ ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి 78, షాదీ ముబారక్ 31 మరియు సిఎంఆర్ఎఫ్ 23 చెక్కులను పంపిణీ చేశారు. వివాహాల కోసం ఆర్థిక సహాయం అందించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు వైద్య చికిత్స అవసరాల కోసం సిఎంఆర్ఎఫ్ సహాయం అందించడం ద్వారా పట్టణంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ సహాయంతో కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారం తగ్గి, అవసరమైన సమయంలో వారికి ఊరటనిస్తుందని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంఆర్వో లక్ష్మీనారాయణతో పాటు వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## పూజారి సౌందర్య రాజన్ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ శివార్లలో నెలకొన్న చిలుకూరు శ్రీబాలాజీ ఆలయ ప్రధాన పూజారి ప్రొఫెసర్ సౌందర్యరాజన్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా,రిజిస్ట్రార్‌గా విద్యా రంగానికి ఆయన విశేష సేవలు అందించారని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రొఫెసర్ రాజన్ రాష్ట్రంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత పాదుగొల్పడంలో ప్రధాన భూమిక పోషించారని, ఆలయాల స్వయం ప్రతిపత్తి కోసం పోరాడారని,"వీసా బాలాజీ"గా చిలుకూరు దేవస్థానానికి ప్రత్యేకత తెచ్చారని కొనియాడారు. సౌందర్యరాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతున్ని ఎంపీ రవిచంద్ర ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోడ్డు నిర్లక్ష్యం క్షణాల్లో ప్రాణాలు తీయగలదు

### 'అరైవ్ అలైవ్'తో విద్యార్థుల్లో చైతన్యం



శామీర్‌పేట్, ఫిబ్రవరి 27:**(నేటి శుభోదయ):** రోడ్డు భద్రతపై యువతలో అవగాహన పెంపొందించేందుకు శామీర్‌పేట్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఎక్సెలెన్షియా కళాశాల, విజన్ పాఠశాలల్లో నిర్వహించబడిందని శామీర్ పేట ది ఐ .రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ డీఐ రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి విద్యార్థులకు రక్షణాత్మక డ్రైవింగ్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్ల కలిగే చట్టపరమైన సమస్యలు, ప్రాణాపాయ పరిణామాలను వివరించారు. రోడ్డు నియమాలను పాటించకపోవడం ఏ వ్యాధికన్నా ప్రమాదకరమని, ఎయిడ్స్, క్యాన్సర్ వంటి వ్యాధులు కాలక్రమేణా ప్రాణాలు తీస్తే, రోడ్డు నిర్లక్ష్యం ఒక్క క్షణంలోనే జీవితాలను చిదిమేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వాహనం నడపడానికి సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్ వయస్సులో వాహనం నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని విద్యార్థులు ఆసక్తిగా విని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా నిలుస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని శామీర్‌పేట్ పోలీసులు తెలిపారు. 27ఎస్ ఎమ్ పిటి 3.విద్యార్థులకు రోడ్డు రవాణా రక్షణ మార్గదర్శలపై వివరణ అందిస్తున్న షామీర్పేట్, డి ఐ రాజు,ఎస్ ఐ శశి వర్ధన్ రెడ్డి తదితరులు

## లాల్‌గడి మలక్పేట్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు:....

### – కమిషనర్ చంద్రశేఖర్



శామీర్ పేట ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** లాల్‌గడి మలక్పేట్ వార్డులో నెలకొన్న మంచినీటి, మురికినీటి పారుదల, రోడ్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ కందం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం పురపాలక సంఘం ప్రధాన బాధ్యత అని అన్నారు. మంచినీటి కొరత నివారణకు కొత్త బోర్లు త్రవ్వించడం, అవసరమైన ప్రాంతాల్లో పైప్‌లైన్లు ఏర్పాటు చేయించడం, పెద్ద మోరీకి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అధికారులు, స్థానిక నాయకులు హాజరై సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు దశలవారీగా పూర్తి చేస్తామని కమిషనర్ చంద్రశేఖర్ వెల్లడించారు. వైస్ చైర్మన్ కంఠం రెడ్డి,మాలతి మాధవ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కైరా గణేష్, బండారి మౌనిక బాబు, తలారి స్వప్న రాంప్రసాద్, చీదు వనజ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 27ఎస్ ఎమ్ పి టి సమస్యల పరిష్కారం కోసం లాల్ గడి మలక్పేటలో మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీషలతో కమిషనర్ చంద్రశేఖర్లు

## ప్రోటీన్ డే సందర్బంగా మజీద్‌పూర్‌లో ప్రజలకు చికెన్ వంటకాల పంపిణీ......




శామీర్ పేట , ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** ప్రోటీన్ డే ను పురస్కరించుకొని అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో ఐబీ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో పోషకాహార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యానికి ప్రోటీన్ అవసరమనే సందేశంతో గ్రామస్థులకు చికెన్ వంటకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పురపాలక సంఘం చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమతుల్య ఆహారం ఆరోగ్యకర జీవనానికి మూలమని, ప్రోటీన్ ఆహారంలో ముఖ్య భాగమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలతి మాధవ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, వార్డు కౌన్సిలర్లు సరసం వనజ అశోక్ రెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి, కైరా గణేష్, ఐబీ గ్రూప్ ప్రతినిధులు, కోడూరి నర్మద, బీసీ సెల్ అధ్యక్షుడు గిర్మాపురం నర్సింగ రావు గౌడ్ పాల్గొన్నారు. నాయకులు అబ్బగౌని సురేష్ గౌడ్, అబ్బగౌని వినోద్ గౌడ్, నాటకరి వెంకటయ్య, బండారి బాబు, నెమురి రాంప్రసాద్, శ్యామ్, అబ్బగౌని ఎట్టయ్య గౌడ్, బండ సతీష్, నేరుడి బాలేశ్, గాదె యాదగిరి, పిట్ల నర్సింలు తదితరులు హాజరయ్యారు. 27ఎస్ ఎమ్ పి టి 2 మజీద్పూర్ లో చికెన్ వంటకాలు పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి తో పాటు ఐ బి గ్రూప్ సభ్యులు

# మున్సిపాలిటీ ముగిసింది.. ఎంపీటీసీ ఎదురుచూస్తోంది..

- ఉందిలే గడ్డు కాలం ముందు ముందునా..
- కాంగ్రెస్ లో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" వన్ మ్యాన్ షో..
- తగ్గేదేలే.. అంటున్న "అంజన్న"..
- ఎంపీటీసీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూట్ ఎటు..?
- ఈసారైనా భారీ ఆధిపత్యాన్ని కాంగ్రెస్ చాటుతుందా..?
- బీఆర్ఎస్ లో ఇకనైనా కలిసి పని చేస్తారా..?
- షాద్ నగర్ నియోజక వర్గంలో రెండు పార్టీల మధ్యే ప్రధాన పోటీ..

షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 27 : హంగులు.. ఆర్భాటాలు.. ప్రచారాలు.. ప్రలోభాల మధ్యన ఎట్టకేలకు మున్సిపాలిటీ ఎన్నికలు ముగిశాయి.. ఇక అటు అధికార పార్టీకి, ఇటు ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మరో సవాలుగా ఎంపిటిసి ఎన్నికలు



ముందుకు రానున్నాయి.. అటు కాంగ్రెస్ లోనూ, ఇటు బిఆర్ఎస్ లోను నెలకొన్న బాలారిష్టాలను దాటి జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ఎవరు సత్తా చాటుతారు..? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. అటు సర్పంచ్ ఎన్నికల్లోను, ఇటు మునిసిపాలిటీ ఎన్నికల్లోను నువ్వా నేనా? అన్న రీతిలో పోటీపడ్డ కాంగ్రెస్–బీఆర్ఎస్ లు మరోసారి ఉత్సాహంగా కదనరంగంలోకి దిగుతున్నాయి.. కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రధాన రాజకీయ ప్రత్యర్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ల మధ్య నువ్వా నేనా అన్న పోటీ ప్రస్తుతం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాకపోయినప్పటికీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నందుకు ఆ పార్టీకి సంతోషంగా ఉంది. అదే విధంగా అధికారం చేతిలో లేకున్నా అధికార పార్టీని ఊపిరి తెలపకుండా చేసి దాదాపు ఎక్కువ స్థానాలను దక్కించుకున్న సంతోషంలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. అయితే



ఆయా పార్టీల్లో ఉన్న బలాలను, బలహీనతలను ఒక్కసారి ఈ సందర్భంగా పరిశీలించినట్లయితే..

### కాంగ్రెస్ పార్టీలో నేతల చరిష్మా..

కాంగ్రెస్ పార్టీలో కట్టప్పలు ఉన్నారా.. కాంగ్రెస్ బలహీనతకు వాళ్లే కారణం అవుతున్నారా.. అనే సందేహాలు గత రెండు ఎన్నికలను చూస్తే కనిపిస్తుంది.. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు లాంటి ప్రభుత్వ పథకాలు ఓవైపు, అటు పట్టణాలను, ఇటు గ్రామీణ ప్రాంతాలను సమానంగా ఏకధాటిగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రగతి వెలుగులు ఒకవైపు ఉన్నప్పటికీ, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మధు జడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డ, విశాల, కాశీనాథ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ లాంటి అగ్ర నాయకులతో పార్టీ నిండినప్పటికీ ఎన్నికల ఫలితాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదు.. సర్పంచ్ ఎన్నికల్లో అతి కష్టం మీద కేవలం ఎనిమిది స్థానాలతో ఎక్కువగా కాంగ్రెస్ అధిపత్యాన్ని చాటగలిగింది. ఇక మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే పరిస్థితి.. కేవలం 15 స్థానాలకు కాంగ్రెస్ పరిమితమైంది. 11 స్థానాలతో బీఆర్ఎస్ దరిదాపుల దాకా వచ్చి కాంగ్రెస్ ను భయపెట్టింది. మూడు నాలుగు చోట్ల కాంగ్రెస్ పార్టీకి చావుతప్పి కన్ను లొట్ట పోయినట్టు అతి తక్కువ మెజారిటీతో గెలిచింది. బీఆర్ఎస్ కరెక్ట్ గా పనిచేసి మరి కొంచెం కష్టపడి ఉంటే ఈరోజు మున్సిపాలిటీ పీఠం ఆ పార్టీ వశం మళ్ళీ అయ్యుండేది. కాంగ్రెస్ కు ఎందుకు ఈ పరిస్తితి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి దిశగా నిరంతరం కష్టపడుతున్న పరిస్థితుల్లో ఎందుకు మార్పు ఉండడం లేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గం ఎక్కడ బయట తిరిగినట్లు కనిపించలేదు.. ప్రచారంలోనూ పెద్ద హడావిడి లేదు.. అయినా వాళ్లు 11 స్థానాల్లో ఎలా గెలవగలిగారు..? మిగతా స్థానాల్లో గట్టి పోటీ ఎందుకు ఇవ్వగలిగారు.. ఇంతమంది కాంగ్రెస్ లో నేతలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఎందుకు ముందడుగు వేయలేకపోతుంది.. అంటే మిగతా నాయకులది కేవలం ప్రచార ఆర్భాటమా..? ఇందులో ఎవరైనా వెన్నుపోటు పొడుస్తున్నారా.. అన్న అనుమానాలు కలగక మానవు..

### ఎమ్మెల్యే వన్ మ్యాన్ షో..

సర్పంచ్ ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించగలిగిందంటే అది కేవలం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వన్ మ్యాన్ షో అని చెప్పక తప్పదు. ఎప్పటికప్పుడు ఎక్కడ బలంగా ఉన్నాం.. ఇక్కడ బలహీనంగా ఉన్నాం అన్నది తెలుసుకొని అప్పటికప్పుడు వ్యూహాలు మారుస్తూ, కొత్త ఆలోచనలను చేరుస్తూ పార్టీ గెలుపు కోసం ఆయన నిద్ర లేకుండా శ్రమించారు. చివరి నిమిషంలో వ్యూహాలు మార్చకుండా ఉండి ఉంటే ఫలితాలు తారుమారై ఉండేవి. ఒక 24వ వార్డును మినహాయిస్తే మిగతా ఏ వార్డులోనూ కాంగ్రెస్ కు రెబల్ బెడద లేకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేయడం చివరి నిమిషంలో ఫలితాలను మార్చింది. మరి మిగతా నాయకులు ఏం చేస్తున్నట్లు.. ఎందుకు పార్టీ విజయం పట్ల వీరు ఆసక్తి చూపడం లేదు.. మిగతా నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడమే పార్టీని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది అన్న విమర్శలు లేకపోలేదు. పట్టణంలో పెద్ద లీడర్లు అని చెప్పుకునే వారు కూడా వారి వార్డుల్లో బోల్తా పడ్డారు. ఎమ్మెల్యే వెంట చరిష్మా చూపే నాయకులు ప్రజా క్షేత్రంలో కొందరి హవా చతికిల పడింది. మరి ఎంపిటిసి ఎన్నికల వరకైనా ఈ పరిస్థితుల్లో మార్పు ఉంటుందా..?

### ఇక్కడ ఇదే పరిస్థితి..

నిజం చెప్పాలంటే బీఆర్ఎస్ లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది.. లేకపోతే ఫలితం వేరేలా ఉండేది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను అదే పార్టీలో టార్గెట్ చేస్తున్న వర్గం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గం. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఇది బహిరంగంగానే జరిగింది. బీఆర్ఎస్ లోనే ఆ పార్టీకి పోటీగా తమ అభ్యర్థులను ఎమ్మెల్సీ నిలబెట్టాడనే ఆరోపణలు విపరీతంగా వచ్చాయి. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేను బహిరంగంగా దూషించడం కూడా అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై అధిష్టానం కూడా సీరియస్



అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీ ఎన్నికలకు ఎమ్మెల్సీని దూరంగా ఉంచారు. అయితే 8వ వార్డులో కౌన్సిలర్ సుధీర్, మరి కొందరు అభ్యర్థులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండగా నిలిచి వారికి గెలుపు కోసం ప్రయత్నించాడని పార్టీలో ఆరోపణలు ఉన్నాయి. ఇది ఎంతవరకు వాస్తవమో తెలియదు.. వచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఏ రూట్ కేటాయిస్తారో పార్టీ వర్గాలకే తెలియాలి. ఒకవేళ అదే నిజమైతే బీఆర్ఎస్ లో వర్గ పోరే ఆ పార్టీ కొంప ముంచింది అని చెప్పక తప్పదు.. మరి రానున్న ఎంపిటిసి ఎన్నికల్లోనైనా వీళ్ళు కలిసి పని చేస్తారా.. లేక ఇదేవిధంగా ఒకరి మీద ఒకరు కుట్రలు పండుకుంటూ ఆశించిన విజయానికి దూరం అవుతారా..? అన్నది వేచి చూడాలి. ప్రస్తుతానికైతే ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఈ రెండు పార్టీల మధ్యనే ఉంటుంది. బిజెపి పోటీ చేసిన పెద్దగా ఎక్కడ ఫలితాలు కనిపించకపోవచ్చు. దీనికి కూడా కారణం ఆ పార్టీలో ఉన్న వర్గ పోరు మాత్రమే. వర్గ పోరును వీడి ఒక తాటిమీద ముందుకు సాగగలిగితేనే ఏ పార్టీ అయినా విజయం దిశగా దూసుకుపోతుంది.షాద్ నగర్ నియోజకవర్గం విషయానికి వస్తే ఈ మూడు పార్టీలు కూడా ఈ గుణపాఠాన్ని ఖచ్చితంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది..

## శామీర్ పేట ఐ టి ఐ లో పీఎంకేవీవై 4.0 కింద ఈవీ సర్వీస్ టెక్నీషియన్ కోర్సుకు ప్రవేశాలు:ప్రిన్సిపాల్ వి. లలిత



శామీర్ పేట,ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** ఆధునిక సాంకేతిక రంగంలో స్థిరపడాలనుకునే నిరుద్యోగ యువతకు శామీర్ పేట ప్రభుత్వ ఐటీఐ కేంద్ర ప్రభుత్వ పీఎంకేవీవై (పీఎంకేవీ ) 4.0 పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో 'ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్' కోర్సుకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి. లలిత తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 1, 2026లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, మరమ్మతులు, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులు ఐన వారు, ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు (2), ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్ మరిన్ని వివరాలకు 9346397755, 9247594519 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని ఆమె తెలిపారు. 27ఎస్ ఎమ్ పి టి 1ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత

## వీర బ్రహ్మంగారి ఆలయ పూజ శంకుస్థాపనలో 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత



వైరా, నేటి శుభోదయ ::: వైరాలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ లో శ్రీ జగద్గురుపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పూజా శంకుస్థాపన జరిగింది. ముందుగా వేద పండితుల సమక్షంలో 13 మంది ఆలయ ట్రస్ట్ మెంబర్స్ దంపతులు పీఠం మీద కూర్చొని శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించి శంకు పూజకు పాలాభిషేకం చేసి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ హాజరై నవధాన్యాలువేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు కౌన్సిలర్లను అభినందించి సత్కరించారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు.

## న్యాయవ్యవస్థ విజయం

### ప్రజాస్వామ్యానికి విజయం : ఏఐఎస్ఎఫ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: వివాదాస్పద పాఠ్యాంశం ఉన్న ఎనిమిదవ తరగతి సోషల్ సైన్స్ సబ్జెక్ట్ ఉపసంహరించుకున్నట్లు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ప్రజాస్వామ్యానికి విజయంగా భావిస్తున్నాం అని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. స్థానిక ఖమ్మం శుక్రవారం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం మాను కోవాలన్నారు. 8వ తరగతి సోషల్ స్టడీస్ లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ రూపొందించిన ఎనిమిదవ తరగతి సోషల్ స్టడీస్ సబ్జెక్టులో న్యాయవ్యవస్థ అవినీతి మయము అవుతుందని ఇది న్యాయ వ్యవస్థ మూలాలను దెబ్బ తీసే విధంగా ఈ పాఠ్యాంశాలను రూపొందించిందని ఆయన అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి చెప్పడం హర్షనీయం అన్నారు. ఇప్పటికే విద్యా విధానంలో మనుధర్మ శాస్త్రాన్ని చొప్పించి శాస్త్రీయ అవగాహన దెబ్బతీసే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి సీనియర్ న్యాయవాదులు తీవ్రంగా స్పందించారు. సమస్య తీవ్రతకు విస్తుబోయిన కేంద్ర ప్రభుత్వం ఆ పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. దీనిని ఏఐఎస్ఎఫ్ స్వాగతిస్తుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ధన్యవాదాలు తెలుపుతుందని చెప్పారు. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మనువాద భావజాలాన్ని వ్యాప్తి చేసే చర్యలను ఉపసవరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్, ఆకాష్, జిల్లా నాయకులు పవన్, సాయి, గోపి, చైతన్య, రమేష్, నరేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా కరణం సందీప్



సదాశివపేట ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా సదశివపేట మండలం తంగేడుపల్లి గ్రామానికి చెందిన కరణం సందీప్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ,అనంతరం కరణం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇట్టి పదవిని అప్పజెసిన ముందుగా రాష్ట్ర ప్రభుత్వనికి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టిజి ఐ ఐ సి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండీ ప్రజలకు సేవాలందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా....చదువును ఆపొద్దు

## విద్యార్థినులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్బోధ

## కోటగల్లి బాలికల పాఠశాలలో పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా...చదువును అర్ధాంతరంగా ఆపొద్దని,ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో చక్కగా స్థిరపడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులకు ఉద్బోధ చేశారు.నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు.రోటరీ క్లబ్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సంయుక్తంగా 60 వేల పునర్వినియోగ సానిటరీ ప్యాడ్లను బాలికలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం కోటగల్లి బాలికల పాఠశాలలో 650 మంది బాలికలకు సానిటరీ ప్యాడ్లు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..ఈ ప్యాడ్లను ఏడాది కాలం పాటు పునర్వినియోగం చేసుకోవచ్చని,వీటిని వాడిన అనతరం శు





భ్రపర్చుకుని చక్కగా ఆరబెట్టుకుంటే,తిరిగి వాటినే వినియోగించుకోవచ్చని సూచించారు.నెలసరి విషయంలో బాలికలు ఆందోళనకు లోను కావద్దని,మహిళలకు ఇది ప్రకృతి సహజంగా జరిగే పరిణామమని అన్నారు.హార్మోన్ల సమతుల్యత లోపిస్తే వైద్య పరీక్షలు జరిపించుకోవాలని సూచించారు.బాలికలు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ,ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని,బలవర్ధకమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు.విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం,గౌరవం లభిస్తుందని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్జనను కొనసాగించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్.బీ.ఐ రీజినల్ మేనేజర్ మహేశ్వరం,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సునీల్,పాఠశాల హెచ్.ఎం సాయరెడ్డి,ఎస్.బీ.ఐ,రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువతే రోడ్డు భద్రతకు అంబాసిడర్లు

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అడవి రాజు



నేరేడ్ మెట్ , ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన నేరేడ్మెట్ ఎస్ఐ సాయి అవినాష్ మాట్లాడుతూ నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చివరగా విద్యార్థులచే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ వినోద్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరు తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా ఉత్తర్వులు

## వరంగల్ కుడా ( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా ఉత్తర్వులు జారీ.

## జారీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 27 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండల తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి లభించింది. వరంగల్ కుడా( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డర్ కాపీని ఆయనకు అందజేశారు. నీతి నిజాయితీకి మారుపేరు రవీందర్ రెడ్డి అని మండల ప్రజలు చెప్పుకుంటారు. సౌమ్యుడు ఉద్యోగ ధర్మం లో నిబద్ధత కలిగిన వ్యక్తి మండలంలో ఎన్నో భూ సమస్యలను పరిష్కరించిన తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి పదోన్నతి పట్ల మండల ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జీవితంలో అయన మరెన్నో మెట్లెక్కి పేదల సంక్షేమం కొరకు పని చేస్తూ ముందుకు సాగాలని వారు కోరుకుంటున్నారు.

# నేటి శుభోదయ దినపత్రిక కథనానికి స్పందించిన యంత్రాంగం

## డాక్టర్ ప్రిన్సెస్ హాస్పిటల్ వదులుతున్న డ్రైనేజ్ నీటితో హుడా కాలనీకి తీవ్ర ఇబ్బందులను అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.




నేటి శుభోదయ
డాక్టర్ ప్రిన్సెస్ హాస్పిటల్ వదులుతున్న డ్రైనేజ్ నీటితో హుడా కాలనీకి తీవ్ర ఇబ్బందులు పట్టించుకోని అధికారులు
Printed Published and owned by Gongura Srinivas Rao, Pri
www.netishubhodaya.com
26 Feb 2026 - Page 12

రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(నేటి శుభోదయ): ఆస్పత్రి వైద్యులు తమ స్వార్థం కోసం మురుగు నీటిని రోడ్డుపై వదలడంతో ఇతర కాలనీలకు వెళ్లిన తమకు ఎందుకులే అంటూ అధికారులకు



ముడుపులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయమని నేటి శుభోదయ దినపత్రిక కథనానికి శంషాబాద్ మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టి మురుగునీటి మాన్ హోల్స్ ను శుభ్రం చేయడం జరిగిందన్నారు.శంషాబాద్ సర్కిల్ హుడా కాలనీలో తరచుగా డాక్టర్ ప్రిన్సెస్ హాస్పిటల్ నుంచి వదులుతున్న మురుగునీరు రోడ్డుపై నిలుస్తున్న పట్టించుకోని అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు స్పందించి నేటి శుభోదయ దినపత్రిక కు సమాచారం ఇవ్వడంతో కథనాన్ని వెలుగు తీయడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జోన్ పరిధిలో హుడా కాలనీ రోడ్ మున్సిపల్ 24వ లో డ్రైనేజీ నిండి మురుగునీరు రోడ్డుపై గత పదిహేను రోజుల నుంచి పొంగిపొర్లుతుంది.ఈ విషయంపై గణేష్ గౌడ్ మాట్లాడుతూ.. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపిన విషయాన్ని నేటి శుభోదయ పత్రిక సమస్య పరిష్కారానికి పూనుకున్న దానికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం శంషాబాద్ మున్సిపల్ అధికారులు నేటి శుభోదయ దినపత్రిక కథనానికి స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# ప్రజల భద్రతే మా ధర్మం.. సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం

## "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జహీరాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం, డ్రైవర్లకు కంటి పరీక్షలు.

## ట్రాఫిక్ నిబంధనలు మీకు, మీ కుటుంబానికి, ఇతర వాహనదారులకు రక్షణ.

## మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.





సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి: "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్



ప్రారంభించారు. అనంతరం ఎస్.వి. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా ఐ-చెకప్ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ - 2026" అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో జహీరాబాద్ ఒకటని, ఇతర రాష్ట్రాలను కలుపుతూ ఉన్న జాతీయ రహదారుల వలన ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుందని, ఈ సమస్యను తగ్గించేందుకు ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చూపులో లోపాలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. కచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు.ప్రతిరోజు పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనాలను పరిమిత వేగంలో నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతి వేగం ప్రమాదకరమని గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మీకే కాకుండా మీ కుటుంబ సభ్యులకు, తోటి వాహనదారులకు కూడా రక్షణ కల్పిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు.డ్రైవర్లు వాహనాల



కండిషన్‌ను తరచూ తనిఖీ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకుదారితీయవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, ఇన్స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, మున్సిపల్ చైర్మెన్ యూనస్, వైస్ చైర్మెన్ శిరిషా-సురేందర్ రెడ్డి, కమిషనర్ జైత్రం, ఆర్.టి.సి డిపో మేనేజర్ స్వామి, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, టౌన్ మరియు రూరల్ ఎస్ఐలు వినయ్ కుమార్, కాశీనాథ్ తదితర సబ్-డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

## అరైవ్-అలైవ్ కార్యక్రమంలో సీఐ రాజు



మంథని, ఫిబ్రవరి-27 నేటి శుభోదయ: రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మంథనిలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో మంథని సీఐ రాజు సూచించారు. శుక్రవారం మంథని పట్టణంలో సీఐ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం 2026 లో భాగంగా, మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి, ముత్తారం పోలీస్ స్టేషన్ ల పరిధిలోని డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 120 మంది డ్రైవర్లు హాజరయ్యారు. అవసరమైన డ్రైవర్లకు సీఐ రాజు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ఐ రవి కుమార్ మంథని ఎస్ఐ -2 సాగర్ లతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.

# పరీక్షల ఒత్తిడికి టెలిమానస్ తోడ్పాటు.....

## విద్యార్థులు హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలి : డీఎంహెచ్‌వో డా. సి. ఉమా గౌరి



మేడ్చల్--మల్కాజ్గిరి, ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** జిల్లాలో కొనసాగుతున్న పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టెలిమానస్ సేవలను విస్తృతంగా అందుబాటులో ఉంచామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రకటించింది. పరీక్షల ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న విద్యార్థులు ఉచితంగా 14416, 1-800-891-4416 హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల సలహాలు పొందవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి తెలిపారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి పరీక్షా కేంద్రంలో టెలిమానస్ పోస్టర్లు ప్రదర్శిస్తున్నామని, అవసరమైతే ప్రత్యక్ష మానసిక ఆరోగ్య సేవలకు రిఫర్ చేసే సదుపాయం కూడా కల్పించామని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం ఫలితాల సమయంలో కూడా మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున టెలిమానస్ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని డా. ఉమా గౌరి సూచించారు.

# కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ కు శిక్షణ ప్రశంసా పత్రం అందజేసిన అధికారులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 27 : ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సారథ్యంలో గ్రామ పరిపాలనలో కీలకమైన సర్పంచులకు 5 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని గ్రామ పరిపాలనలో సర్పంచి పాత్ర ఎంతో కీలకమని, గ్రామాభివృద్ధికి శిక్షణ ఎంత దోహదపడుతుందని కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పల్లెపాలన, పంచాయతీరాజ్ చట్టం తదితర అంశాలపై తర్ఫీదు గ్రామ పరిపాలనకు ఎంతో జ్ఞానోదయం కలిగిందని చెప్పారు.సర్పంచులు 5 రోజుల పాటు ఉండేందుకు భోజన, వసతి సౌకర్యాలను మెరుగ్గా ఏర్పాటు చేశారు.పల్లె పరిపాలనలో గ్రామాల సర్పంచుల పాత్రపై ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు సర్పంచులు కృషి చేయాలని సూచించారని, శిక్షణను ఐదేళ్లకు సరిపడా రాజకీయ అనుభవజ్ఞంగా మేధావులుగా తర్ఫీదును ఇవ్వడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య - అర్థరహిత ఆరోపణలతో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై నోరు పారేసుకున్న మన తొలి వెలుగు రఘు ను తక్షణమే చట్టం రిత్యా శిక్షించాలి : మిక్కిలినేని నరేంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో వేసుకున్న ఇండ్ల తొలగింపు ప్రక్రియను అసత్య , సత్య దూరమైన కల్పితలను సృష్టించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తుమ్మల గౌరవానికి భంగం కలిగిస్తున్న తొలివెలుగు రఘు, ఇతర యూట్యూబ్ ఛానల్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలి నరేంద్ర శుక్రవారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవే తన పరమావధిగా భావిస్తూ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహనీయుడు తుమ్మల పై ఇటువంటి చిల్లర ఆరోపణలతో వారి గౌరవానికి భంగం కలిగించడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిలారు బాబ్జి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# నహీ బ్రాహ్మణ దుకాణాలకు జీరో బిల్ పునరుద్ధరణ కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

## సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చిస్తానని మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ



మల్కాజిగిరి, ఫిబ్రవరి 27: **(నేటి శుభోదయ):** నాహి బ్రాహ్మణ దుకాణాలకు గతంలో అమలులో ఉన్న ఉచిత విద్యుత్ 'జీరో బిల్' విధానాన్ని పునరుద్ధరించాలని మల్కాజిగిరి నా హీ బ్రాహ్మణ సంఘం సభ్యులు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ అధ్యక్షతన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘం ప్రతినిధులు వివరించగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నహీ బ్రాహ్మణ దుకాణాలకు జీరో బిల్ సదుపాయం కల్పించారని, ప్రస్తుతం నెలవారీగా విద్యుత్ బిల్లులు విధిస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న దుకాణాలకు కూడా తప్పనిసరిగా నెలవారీ బిల్లులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చిన్న వ్యాపారులపై ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నహీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోచన్న, కార్యదర్శి బాబు, ప్రవీణ్, నవీన్, హరీష్, కిరణ్, మహేష్, కృష్ణ పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకన్న, జనార్ధన్, కోటేశ్వర, నవీన్, రాజకుమార్ హాజరయ్యారు.

# వెల్జాల్ హాకా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో యూరియా

## నిర్వాహకులు అయిల్ సాయికుమార్ గౌడ్






నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని హాకా రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందనీ నిర్వాహకులు అయిల్ సాయికుమార్ గౌడ్ తెలిపారు.మాట్లాడుతూ హాకా రైతు సేవా కేంద్రంలో తలకొండపల్లి మండల (ఏ.ఓ) సహకారంతో ఏలాంటి దళారీ వ్యవస్థ కు తావు లేకుండా పారదర్శకంగా రైతులకు యూరియ అందిస్తానని,రైతులకు అందిస్తానని,వెల్జాల్ రైతులు ఫర్టిలైజర్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో యూరియా బుక్ చేసిన రైతులకు హాకా రైతు సేవా కేంద్రంలో యూరియా ఎరువులు పంపిణీ మరింత పారిదర్శకతంగా క్యూలైన్ లేకుండా నిలబడాల్సిన అవసరం లేకుండా రైతులు వరి,మొక్కజొన్న,వేరుశనగమొదలగు పంటలకు సులభంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రైతులు యూరియా తీసుకోగలరని,వెల్జాల్ గ్రామంలోని హాకా రైతు సేవా కేంద్రం నిర్వాహకులు ఆయిల్ సాయి కుమార్ గౌడ్ తెలిపారు.

# రాష్ట్ర మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన దమ్మపేట కాంగ్రెస్ నాయకులు



దమ్మపేట, నేటి శుభోదయ ::: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు శుక్రవారం దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కి ఫిర్యాదు చేశారు. గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ దమ్మపేట ఎస్ ఐ కి కాంగ్రెస్ నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ స్వయం ప్రసాద్, మాజీ జడ్ పి టి సి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, అడపా రాంబాబు, కాసాని నాగప్రసాద్, ఎండి వలీ పాషా, యర్ర వసంతరావు, ప్రభాకర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి నాన్ టీచింగ్,వర్కర్లకు వేతనాలు పెంచాలి

### ఎస్.ఎల్ పద్మ,ఎం.సుధాకర్,ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ : రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి,నాన్ టీచింగ్,వర్కర్లకు వేతనాలు పెంచాలని,వారి ఇద్దరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) రాష్ట్ర కమిటీగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో సమగ్ర శిక్ష అభియాన్,స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ....ఈసారి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి,నాన్ టీచింగ్ సిబ్బందికి 24 వేల నుండి 32వేలు,వర్కర్లకు నెలకు 19వేలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.మహిళలపై వివక్షతను రూపుమాపడమే మా లక్ష్యం



అంటూ,సాధికారత కావాలని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళలపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయన్నారు.కేజీబీవీ,మోడల్ స్కూల్ నాన్ టీచింగ్,వర్కర్లకు ఇతర శాఖల రెసిడెన్షియల్ సిబ్బంది కంటే,ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ సిబ్బంది కంటే కూడా అతి తక్కువ వేతనాలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నదన్నారు.వీరీ వేతనాల పెంపు కోసం విద్యాశాఖ ఉన్నతాధికారులకు,ప్రజా భవన్ లో అధికారులకు,ప్రభుత్వ పెద్దలకు,చివరకు ముఖ్యమంత్రికి విన్నవించినా వేతనాలు పెంచకపోవడం,సమస్యలు పరిష్కరించక పోవడం అన్యాయమన్నారు. కేజీబీవీ,మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచి,అమలు చేయాలన్నారు.వర్కర్లు పనిభారంతో అవస్థలకు గుర్రై,అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు.ఇప్పటికైనా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు.రిటైర్ ర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ?5లక్షలు ఇవ్వాలన్నారు.ఉద్యోగ, ఆరోగ్య భద్రత,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.వీక్లీ ఆఫ్,డ్యూటీచార్ట్ అమలు చేసి,పనిభారం తగ్గించాలన్నారు. హెచ్ఎంఎస్ విధానం అమలునుండి అకౌంటెంట్లను తప్పించాలని లేదా కేర్ టేకర్ లను నియమించాలన్నారు.కంప్యూటర్,ఒకేషనల్ ఇన్స్ స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు.వర్కర్లకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.కొత్తగా నియమింపబడి,సంవత్సర కాలంగా వేతనాలు రానివారి బకాయిలను వెంటనే విడుదల చేయాలి.మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి కేజీబీవీ సిబ్బందికిస్తున్న పద్ధతిలోనే వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు.గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్,వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు.వీరి సర్వీస్ కాలానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి మార్కులు ఇవ్వాలని,చాలా ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అరుణ్ కుమార్ అరుణ,రాష్ట్ర నాయకులు హేమలత,లక్ష్మీ,సుమలత, సునీత, అలివేలు,లక్ష్మి, వీరమని, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండలం విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న

### - చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ప్రతినిధి 27:): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు మెంబర్లను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జే.కే.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహక చెక్కులను అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కందుకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీని కాదని మండల ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అపూర్వ విజయాన్ని అందించి 12 సర్పంచ్లను గెలిపించుకున్నారని...వాళ్ల నమ్మకాన్ని అదేవిధంగా కొనసాగించేలా గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని... అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సాద మల్లారెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ విద్యార్థినికి స్వర్ణ కిరీటం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం



నారాయణఖేడ్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణానికి మరో గౌరవకరమైన ఘనత దక్కింది. తెలంగాణ హిందీ ప్రచార సభ మరియు హిందీ సేవా సదన్ మహా విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ ప్రతిభా పరీక్షల్లో నారాయణఖేడ్ పట్టణంలోని వాటికన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని యం. సౌజన్య ప్రతిభ కనబరచి స్వర్ణ పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ విషయం గురించి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు: కె. రాంచందర్ వెల్లడించారు. హిందీ భాష పట్ల ఆసక్తి పెంపొందించడానికి, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి పరీక్షలు ఎంతో దోహదపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఇతర విద్యార్థులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. రాంచందర్, ట్రస్మా అధ్యక్షులు కుమ్మరి ప్రకాష్, వాటికన్ పాఠశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.స్వర్ణ పతకం సాధించిన విద్యార్థిని సౌజన్యను పాఠశాల డైరెక్టర్ ప్రశాంత్, ప్రిన్సిపాల్ రమేష్, కరస్పాండెంట్ మారుతి, వైస్ ప్రిన్సిపాల్ రాధిక మరియు ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే హన్మంతరావు పేట గ్రామస్థులు సౌజన్య సాధించిన ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె సాధించిన ఈ గౌరవం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో : రాయల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర



గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్ని మాట్లాడారు. భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించ బోతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు. అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని బిఆర్ ఎస్ నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఇళు ్ళ కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,మేయర్ పూనకోల్లు నీరజ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,సాధు రమేష్ రెడ్డి,కమర్తపు మురళి, బాలగంగాధర్ తిలక్,గౌస్,బచ్చలకూరి నాగరాజు,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించిన

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-27 నేటి శుభోదయ: సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా నుంచి వెళ్లిన 22 మంది విద్యార్థులు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 10 కంచు పతకాలు గెలుచుకున్నారని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రెసిడెంట్ సురేందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి



సంగారెడ్డి ,ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం, కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం



(మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో



ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### వేసవిలో దాహార్తి సమస్య తలెత్తకూడదు

### అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే,కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ : నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో శుక్రవారం వారు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై,నగర ప్రగతిపై సమీక్ష జరిపారు.ఆయా శాఖల వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ,ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి,ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు,ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పలు డివిజన్లలో సీ.సీ,బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు,రోడ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉండగా,వాటిని వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు.ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా దాహార్తి సమస్య నెలకొనకుండా ప్రణాలికాబద్దంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అమృత్ పథకం కింద కొత్తగా 18 మంచి నీటి ట్యాంకులకు గాను 14 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం



అయ్యాయని,మిగితా నాలుగు ట్యాంకుల పనులను కూడా త్వరగా జరిపించాలని అన్నారు.అదేవిధంగా మంచినీటి పైప్ లైన్ విస్తరణ,భూగర్భ డ్రైనేజీ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు.అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,మహా ప్రస్తానం ఆకృతిలో స్మశాన వాటికను నిర్మించాలని, ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ సముదాయాలను పూర్తి చేయించి,ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడుతూ విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పీ.ఎంశ్రీ నిధులతో అర్బన్ ఏరియాలోని ఆరు పాఠశాలల్లో చేపట్టిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు.పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేస్తూ,ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అర్బన్ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు వేగంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు.కాగా,అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపక్కనే క్రషర్ డస్ట్

### ప్రజల ప్రాణాలకు ఇబ్బందిగా మారిన క్రాషేర్ డస్ట్

### రంగాపూర్ శివారులో ప్రమాదాలకు ఆహ్వానంబిలి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 27: షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ శివారులో రోడ్డుకు పక్కనే భారీగా క్రషర్ డస్ట్ గుట్టలను డంప్ చేసి ఉంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ గుట్టలు రహదారికి అతి సమీపంగా ఉండటంతో ప్రయాణికులు రోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోంది. వాహనాలు వెళ్లే ప్రతిసారి ఎగిసిపడుతున్న దుమ్ము కారణంగా ప్రయాణికుల కళ్లలోకి ధూళి చేరి చూపు మందగించడం, వాహన నియంత్రణ కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం తీవ్రంగా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. హెచ్చరికలు జారీ చేసినా, అమలు పరచే దిశగా మాత్రం ఎలాంటి ప్రయత్నం జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ క్రషర్ డస్ట్ గుట్టలను వెంటనే తొలగించి రహదారి భద్రతను కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



సదాశివపేట ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలములోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ గా డి.స్వాతి,డిఈవో గా స్పందన, ఎంఈవో గా హరిక, కాంప్లెక్స్ హెచ్ఎం గా ఆర్.రుషి, హెచ్.ఎం గా వై.వర్షిని. మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గా వ్యవహరించారని తెలిపారు, అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం.నాగరాణి అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నిఖిత బింబాచారి హాజరై, విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, బాగా చదివి, సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, టీచర్స్ ఉమాదేవి,రమేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి కరామతుల్లా, టీచర్స్ యూనియన్ నాయకులు ప్రవీణ్,శ్రీనివాస్, సిఆర్పిలు మల్లేశం,రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో 6వ ర్యాంకు రుక్షిత సంగారెడ్డి జిల్లా ఫిజిక్స్ టాలెంట్ టెస్టులో మొదటి ర్యాంకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తం



సదాశివపేట ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి : మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుడుపల్లి రాజనర్సింహ మరియు మహేశ్వరి ల మొదటి కుమార్తె రుక్షిత సంగారెడ్డి జిల్లా ఫిజిక్స్ టాలెంట్ టెస్టులో మొదటి ర్యాంకు రావడం మరి అదే రకంగా తెలంగాణ రాష్ట్రంలో 6వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తం చేశారు ఆమె టాలెంట్ టెస్టులో వచ్చినటువంటి స్థానాన్ని చూసిన గ్రామస్తులు కూడా సంతోషిస్తూ శాలువాలతో సత్కరించడం స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్ కురుమ మాట్లాడుతూ మీరు చదివే చదువుల్లో ఇకముందు కూడా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం రావాలని అదే రకంగా మంచి ఉన్నత చదువులు చదివి మన గ్రామానికి ఒక మంచి పేరు తీసుకురావాలని ఇకముందు కూడా ఏ టాలెంట్ టెస్టులు ఉన్న మీరు మీ టాలెంటును ప్రదర్శించాలని చదువుపై దృష్టి పెడుతూ మునుముందుకు వెళ్లాలని కోరుతున్నట్టుగా తెలపడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు నరేష్ గౌడ్ పంచాయతీ వార్డు మెంబర్లు మల్లగారి యోహాన్ మరియు మొన్నే మధు మాజీ వార్డ్ మెంబర్లు దుర్గంబోయిని పెద్ద పోచయ్య, చిరంజీ బాపూజీ, గ్రామ పెద్దలు కవులే యాదగిరి, రామా గౌడ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది



## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.



ఏన్కూరు, (నేటి శుభోదయ, ఎమ్మెస్ గోపాలరావు):: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామం నుండి ఏన్కూరు చెరువు కట్ట బజార్లో గల ముత్యాలమ్మ ఆలయం వరకు బిటి రోడ్డుకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. బీటీ రోడ్డు సుమారు 10 కోట్ల తో మంజూరు అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... ఈ రోడ్డు గార్లఒడ్డు, ఏన్కూరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, వంట గ్యాస్ సబ్సిడీ తదితర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, గార్ల ఒడ్డు గ్రామ ఉప సర్పంచ్ శివలంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, తహసిల్దార్ శేషగిరిరావు,ఎండిఓ పల్లి భాగ్యశ్రీ,నాయకులు భూక్యాలాలు నాయక్, మేడ ధర్మారావు, గాలిబ్ సాహెబ్, శెట్టిపల్లి నరేష్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వీరు నాయక్,పఠాన్ మజీద్ ఖాన్, వరశంకర్ ప్రసాద్, మానుకొండ శ్రీను, కనిశెట్టి వెంకన్న, నన్నే ఖాన్,ఈఊరీ సైదులు, మాలోతు నరసింహారావు, నిమ్మల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తొలి వెలుగు రఘు పై ఖమ్మం జిల్లాలో ఫిర్యాదుల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్లో శుక్రవారం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలి వెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్లో సిఐ కి ఫిర్యాదు చేశారు. గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ రఘునాథపాలెం మండల సిఐ కి కాంగ్రెస్ నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా

### రాధర్ దత్తు ఏకగ్రీవ ఎన్నిక



నారాయణఖేడ్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మనూరు మండలంలో సర్పంచ్ ఫోరం నూతన కమిటీని శుక్రవారం మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పరస్పర చర్చలు,ఏకాభిప్రాయంతో ఫోరం అధ్యక్షులుగా దోసపల్లి సర్పంచ్ బిరాధర్ దత్తును,ఉపాధ్యక్షులుగా సంగారెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిరాధర్ దత్తు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా కృషి చేస్తామని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా ఫోరం వేదికగా పనిచేస్తామని చెప్పారు. సర్పంచుల హక్కుల పరిరక్షణ, గ్రామ నిధుల సమర్థ వినియోగం, పారదర్శక పరిపాలన కోసం అందరితో కలిసి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాణపూర్ సర్పంచ్ ఎంబడి సంగారెడ్డి మాట్లాడుతూ..మండలంలోని అన్ని సర్పంచులను సమన్వయం చేస్తూ గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.సమావేశంలో పాల్గొన్న సర్పంచులు నూతన కమిటీపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఫోరం చురుకుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో నేరల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

### సీ.ఎం.ఆర్ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని
### వైట్ కాలర్ నేరాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలి
### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 27 నేటి శుభోదయ : శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాదు,ఆర్మూర్,బోధన్ డివిజన్ ల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు.ఈ సమావేశంలోఅన్ని డివిజన్ల ఏ.సీ.పీలు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....సీ.ఎం.ఆర్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని సాక్ష్యాల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని ఆదేశించారు.ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.కేసుల పురోగతిని తరచూ సమీక్షిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు.నిజామాబాదు లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రధానంగా సైబర్ మోసాలు,బ్యాంకింగ్ ఫ్రాడ్లు,ఆర్థిక నేరాలు,నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై చర్చించి,కేసుల నమోదు,దర్యాప్తు పురోగతి,నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.ప్రత్యేక బృందాల ఏర్పాటు చేయాలని,సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.బాధితులకు త్వరిత న్యాయం అందేలా చూడాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు.రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే,స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిబుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ జి.బస్వా రెడ్డి,నిజామాబాద్ ఏ.సి.పి బి.ప్రకాష్,బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్,ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి,సి.టి.సి ఏ.సి.పి రాజశేఖర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సిసిఆర్బి సి.ఐ రమేష్,అంజయ్య,ఎం.టి.ఓ శేఖర్ బాబు,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీలత,సి.ఐలు,ఎస్సైలు,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ



ఏలూరు, నేటి శుభోదయ ::: జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం 2.30 సమయంలో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని రోగులకు, వారి సహాయకులకు ఎంపీ సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల ఐసీయూ, డయాలసిస్, అత్యవసర విభాగాలలో అందుతున్న సేవలను ఎంపీకి వివరించారు.



## ప్రపంచ ఎన్జీవోల దినోత్సవం శుభాకాంక్షలు హాజీ బాబా

### షేక్ హాజీ బాబా సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఎన్జీవో సంస్థ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రపంచ ఎన్జీవోల దినోత్సవం సందర్భంగా సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఎన్జీవో సంస్థ ద్వారా మహేశ్వరం మండలంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు మహేశ్వరం మండల కేంద్రంలో నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి ఆధ్వర్యంలో ఓపెన్ 8 వ తరగతి. ఓపెన్ 10 పదవ తరగతి. శారద ఒకేషనల్ కాలేజీలో చదివించి పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు మరియు వృత్తి నైపుణ్యం కలిగిన వారికి టైలరింగ్. బైక్ మెకానిక్. ఎలక్ట్రిషన్. ఏసీ టెక్నీషియన్. మొబైల్ మెనిక్. లాంటి స్కిల్ డెవలప్మెంట్ విద్య అందించి పరీక్షలు నిర్వహించి సుమారుగా 200 మంది విద్యార్థులకు. స్కాలర్షిప్. మరియు ప్లేస్మెంట్. ఇప్పించామని అన్నారు. మహేశ్వరం గ్రామ స్వయం సహాక సంఘాల మహిళలకు గ్రామపంచాయతీ కార్యాలయం మరియు బిసి కమ్యూనిటీ హాల్లో ఫ్యాషన్ డిజైనింగ్. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిబిరాలు నిర్వహించి శిక్షణ అందించి సర్టిఫికెట్లు పంపిణీ చేశామన్నారు మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో మరియు దుబ్బచర్ల గ్రామంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించామన్నారు. మరియు స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించామన్నారు. మహేశ్వరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక కార్యక్రమాలు. అవగాహన సదస్సులు. నిర్వహిస్తున్నాం అన్నారు సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతికి మరియు సొసైటీ ట్రెజరర్ రమేష్ కి మరియు సొసైటీ సభ్యులు అందరికీ షేక్ హాజీ బాబా తరఫున మరియు మహేశ్వరం మండల సొసైటీ విద్యార్థుల తరఫున ప్రపంచ ఎన్జీవోల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు

## కాటారంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సుడిగాలి పర్యటన



మంథని, ఫిబ్రవరి -27 నేటి శుభోదయ: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం కాటారం మండలంలోని పలు మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది. కాటారం గ్రామపంచాయతీ లోని గారేపల్లికి చెందిన ఆడవాల చరణ్ (అంజి) ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది, కాటారం గ్రామపంచాయతీ లోని కాటారం గ్రామానికి చెందిన గంట వెంకటస్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.చింతకాని గ్రామ పంచాయతీకి చెందిన సెట్టుపల్లి శంకరయ్య జంగం అయ్యగారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది, కొత్తపెల్లి గ్రామ పంచాయతీకి చెందిన కొత్తపల్లి లో పాగే పెద్ద పోచయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.అదే గ్రామ పంచాయతీకి చెందిన తాళ్లపల్లి శంకరయ్య కాలుకు గాయం కావడంతో అతడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, తోట జనార్ధన్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ప్రతాపగిరి సర్పంచ్ పూర వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొండగొర్ల బానయ్య,గాలి సడవలి, కొండ గొర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్ ,మానేం రాజబాబు, రామిళ్ళ రాజు,ఉప్పు సంతోష్,వంగల రాజేంద్ర చారి,ఎండీ ముబీన్,ఎండీ జమీర్, చీమల వంశీ, పసుల శంకర్, రమేష్ రెడ్డి,తోట సతీష్,సుంకరి మల్లేష్, గంటసమ్మయ్య, రజాకర్, రాజుకుమార్, మంతెన రమేష్ , సకినాల ప్రశాంత్, ఆత్కూరి బాలరాజు,శ్రీనివాస్ , మైనర్,మల్లయ్య,లక్మయ్య,అజ్మీరా దేవా, తాటి రాజు కుమార్, రాళ్ళపల్లి తిరుపతి, పాగే సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రబ్బీ పోటీల్లో కందిమళ్ల సాయి ప్రహర్షిని కాంస్య పతకం

### జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు, తమ గ్రామానికీ గర్వకారణం :
### సాయి ప్రహర్షిని తల్లి దండ్రులు కందిమళ్ల ఉమా మహేశ్వర రావు- సరిత



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన కందిమళ్ల సాయి ప్రహర్షిని 9వ తరగతి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల లో ఖమ్మం గర్ల్స్-1 చదవుతుంది తనతో పాటు మిగతా విద్యార్థినులు జాతీయ స్థాయి రబ్బీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంస్య పతకాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. శారద ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాఠశాల విద్యార్థినులు ఇటీవల తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ ఇండియా ఉమెన్స్ రబ్బీ లీగ్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-15 విభాగంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. విజయంతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థినులను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా రబ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది క్రీడాకారిణులు ద్వితీయ స్థానాన్ని సాధించగా, అందులో కందిమళ్ల సాయి ప్రహర్షిని కూడా భాగస్వామిగా ఉండటం విశేషమైంది. ఈ సందర్భంగా సాయి ప్రహర్షిని తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ఆమెకు క్రీడలపై ఆసక్తి ఉందని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కృషి చేస్తూ ఈ స్థాయికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు, తమ గ్రామానికీ గర్వకారణమని తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలు జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా తమ సత్తా చాటారని, ఇది భవిష్యత్తులో మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఈ.టి ప్రేమారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఎజె అరుణకుమారి, విజిలెన్స్ అధికారి కె. సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు.






## మహేశ్వరం చౌరస్తాలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలే ఉండాలి

### ఇతర విగ్రహాలు పెడితే గొడవలు జరిగే ఆస్కారం
### ఇతర విగ్రహాల వల్ల మత ఘర్షణ జరిగే అవకాశం
### శివాజీ కానీ ఇతర విగ్రహాలు ఇతర చౌరస్తాలో పెట్టుకోవచ్చు




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 27:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న చౌరస్తాలో ఇంతకుముందు ఉన్నట్టుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు మాత్రమే ఉండాలని అక్కడ ఇతర విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల ఘర్షలను ఏర్పడే అవకాశం ఉంటుందని అందుకని అక్కడ ఎంతో ముందుకు ఉన్నట్టు ఆ విగ్రహాలు మాత్రమే ఉండాలని ఇతర విగ్రహాలు అక్కడ పెట్టి లేనిపోని మత ఘర్షణలకు దారితీసే ఆకాశం ఇవ్వకూడదని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు మహేశ్వరంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని ఉద్రిక్తతలుగా ఏర్పడే విధంగా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అంబేద్కర్ చౌరస్తా ఇప్పటి నుంచో గత 40 సంవత్సరాలుగా పేరు ఉందని ఆ పేరును పాడు చేయద్దని కోరారు. అక్కడ ఎలాంటి ఇబ్బందుల గురిచేసిన ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు.

## పెద్దమారూర్ గ్రామంలో కిచెన్ షెడ్‌కు భూమి పూజ



వనపర్తి జిల్లా నేటి శుభోదయం: చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పి హెచ్ఎస్)కు మంజూరైన కిచెన్ షెడ్ నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.3,40,000 నిధులు మంజూరవగా, ఆ నిధులతో నిర్మించనున్న కిచెన్ షెడ్‌కు గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ-లక్ష్మయ్య, ఉపసర్పంచ్ ఎం. నరేష్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని శుభ్రతతో, సౌకర్యవంతంగా తయారు చేయడానికి కిచెన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రత్నయ్య రాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కల్వకోలు ఉసేయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, బి సుగ్రీవుడు దాసరి వెంకటస్వామి పి కురుమయ్య వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, అరుణ, ఎ. పురేందర్, పసుల పురేందర్, లక్ష్మీదేవమ్మ, శారద, మల్టీపర్పస్ వర్కర్లు రామకృష్ణ, ప్రసాద్ ఎల్లయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, పద్మ, మేస్త్రి శివయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి దిశగా చేపడుతున్న పనుల్లో భాగంగా ఈ కిచెన్ షెడ్ నిర్మాణం విద్యార్థుల సంక్షేమానికి దోహదపడనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

